# యేసు జీవితం

The Life of Christ *Illustrated* - Telugu



# యేసు జీవితం

**The Life of Christ *Illustrated* - Telugu**

Script by Iva Hoth
Illustrations by Andre Le Blanc
Bible Editor, C. Elvan Olmstead, Ph.D.

*Cook Communications*
*Ministries International*

# The Life of Christ Illustrated

## Telugu Edition

Copyright 2015 Voice Media

info@VM1.global
Web home: www.VM1.global

All rights reserved. No part of the publication may be reproduced, distributed or transmitted in any form or by any means, including photocopying, recording, or other electronic, or mechanical methods, without the prior written permission of the publisher, except in the case of brief quotations embodied in critical reviews and certain other noncommercial uses permitted by copyright law. For permission requests, email the publisher, addressed “Attention: Permission Coordinator,” at the address above.

This publication **may not be sold, and is for free distribution** only.

# యేసు జీవితం

మత్తయి, మార్కు, లూకా మరియు యోహాను సువార్తలనుండి

క్రొత్త నిబంధనలోని మొదటినాలుగు పుస్తకాలను "సువార్తలు" అని అంటారు. దానర్థం "శుభవార్త"! యేసును గూర్చి.... ఆయన జీవితం, బోధలు, మరణం మరియు పునరుత్థానములను గూర్చిన శుభవార్త. చాలా విషయాలలో ఈ నాలుగు పుస్తకాలూ ఒకే విధంగా ఉంటాయి గనుక వాటిలోని విషయాలను మరియు సత్యాలను కూర్చి ఒకే కథగా ఇక్కడ మీకు చెప్పబడుతుంది.




యూదుల మాతృదేశమైన పాలస్తీనా దాదాపుగా 60 సంవత్సరాల పాటు మహాగొప్ప సామ్రాజ్యమైన రోమా పరిపాలనలో ఉంది. తమ ఆధిపత్యాన్ని కొనసాగించడానికై రోమీయులు హేరోదు అనబడే వ్యక్తిని ఆదేశ పాలకునిగా నియమించారు. అతడు తెలివి గలవాడే గాని క్రూరుడు. యూదులు అతన్నీ, అతని దర్బారుకు వచ్చే రోమా అధికారులనూ ద్వేషించేవారు. అది క్రీ॥ పూ (క్రీస్తుకు పూర్వం) 6వ సంవత్సరం నాటిమాట.
ఓ ముసలివాడా, ఇది మోసుకొని నా వెంట రా!


ఆ పెట్టె చాలా బరువుగా ఉంది. అటువంటి వృద్ధులు మోయలేరు!
రోమీయులవన్నీ పట్టించుకోరు.


కొన్ని గంట తర్వాత ఆ వృద్ధుడు తన ఇల్లు చేరుకొన్నాడు.
తాతయ్యా! ఏం జరిగింది?
ఒక రోమా సైనికుడు బరువైన ఒక పెట్టెను హేరోదు భవనం దాకా ఈయనతో మోయించాడు.


ఎందుకమ్మా?
అది చట్టం! ఒక రోమా సైనికుడు యూదుని చేత తన సామాను ఒక మైలు దూరం మోయించవచ్చు. అది న్యాయం కాదు. కాని ......... రోమీయులు.......
రోమీయులు ప్రతి విషయంలో మనలను పీడిస్తారు. కాని మన ప్రభుత్వంలో మన పక్షాన మాట్లాడే వారే లేరు. గతంలో దావీదు మహారాజు కాలంలో మనమే పాలకులం!
ష్! ఎవరైనా వింటారు.
ఓ దేవా! ఒక విమోచకున్ని మా కొరకు పంపిస్తానని వాగ్దానం చేశావు. అయనెప్పుడొస్తాడు?
ఆ విమోచకుని కొరకు మనలను సిద్ధం చేయడానికై ముందుగా ఒకరిని దేవుడు పంపుతాడని ప్రవక్తయైన మలాకీ చెప్పాడు. ఆ సహాయకుడింకా రానేలేదు.


ఆరోజు మధ్యాహ్నం .... యెరూషలెంలోని యూదులు ప్రార్థించే నిమిత్తం దేవాలయంలో కూడుకొన్నప్పుడు.... జెకర్యా అనే ఒక వృద్ధ యాజకుడు ధూపము వేసి ప్రార్థించడానికై పరిశుద్ధస్థలంలోకి ప్రవేశించాడు.
ఇది నా జీవితంలో మహాగొప్పదినం. ఇన్ని సంవత్సరాల తర్వాత నా వంతుగా దేవుని బలిపీఠం మీద ధూపం వేసే అవకాశం వచ్చింది.


అతడాలయం లోపం చాలా సేపుండడంతో బయటున్న ప్రజలెంతో ఆశ్చర్యపడ్డారు.
మిగిలిన యాజకులకన్నా జెకర్యా ఎక్కువసేపు ప్రార్థిస్తాడు
అతడు చాలా మంచివాడు. కాని అతసి తర్వాత ఆ స్థానంలో ఉండటానికి అతనికి కుమారుడు లేకపోవడం దురదృష్టకరం..


చివరికి ........ జెకర్యా బయటకు వచ్చి ప్రజలముందు నిలబడ్డాడు.
దేవుని పరిశుద్ధ స్థలంలో ఏం జరిగింది?

# దేవుని నుండి ఒక రహస్యం

లూకా 1 : 23-55 ననుసరించి




ఒక కుమారుడా?! దేవుడేర్పరచుకొన్నవానికి అతడు మార్గం సిద్ధపరుస్తాడా?!
కానీ జెకర్యా, నాతో ఇదంతా చెప్పడానికి బదులుగా ఎందుకు వ్రాసి చూపిస్తున్నావు?
జెకర్యా రెండవసారి తన సమాధానాన్ని వ్రాసి ఆమెకందించాడు.
దేవుడు నన్ను క్షమించు గాక! నేను దేవదూత సందేశాన్ని అనుమానించాను. ఆ సందేశం నిజమయ్యే దాకా నేను మాట్లాడలేనని ఆయన చెప్పాడు.
జెకర్యా మరియు ఎలీసబెతు, దేవుడు వారి యందుంచిన గొప్ప నమ్మకాన్ని బట్టి చెప్పనశక్యమైన సంతోషంతోనూ, సంభ్రమాశ్చర్యాలతోనూ తమ కుమారుని జన్మం కొరకు సిద్ధపడసాగారు. ఆ నెలలు గడుస్తుండగా, తన ప్రజలకు దేవుడిచ్చిన వాగ్దానాలను వివరించే లేఖన భాగాలను ఇద్దరూ కలిసి చదివేవారు.
వృద్ధ యాజకుడైన జెకర్యా మరియు అతని భార్య తమ కుమారుని రాకకై ఎదురుచూస్తూ ఉండగా, ఎలీసబెతు బంధువురాలైన మరియకు గాబ్రియేలు దూత దర్శనమిచ్చాడు. నజరేతులోని యోసేపు అనబడే ఒక వడ్రంగికి ఆమె ప్రధానం చేయబడింది.
మరియా భయపడకు! దేవుడు తన కుమారునికి తల్లిగా ఉండడానికై నిన్ను ఎన్నుకొన్నాడు. ఆయనకు యేసు అనే పేరు పెట్టబడుతుంది. ఆయన రారాజు! ఆయన రాజ్యానికి అంతముండదు.
నేను దేవుని దాసురాలిని! ఆయన ఏం చెప్పితే అది చేస్తాను.


దేవునిదూత తనతో చెప్పిన సందేశాన్ని మరియ ఎవరికీ చెప్పలేదు. కాని కొద్దిరోజులకు యోసేపును కలవడానికై అతడు పనిచేసే వడ్రంగి కొట్టుకు వెళ్ళింది..
నేను వెళ్ళి మా బంధువురాలైన ఎలీసబెతును చూసి రావాలని అనుకుంటున్నాను.
యూదాకా! నివొక్కదానివే అక్కడ కెళ్ళడం నాకెంత మాత్రం ఇష్టంలేదు. మన కొరకు నిర్ణయించబడిన గడువు తీరి మన పెళ్ళి జరిగితే నేనే నిన్ను అక్కడికి తీసుకెళ్ళేవాన్ని.
అయితే మరియ ఒంటరిగానే నజరేతునుండి బయలుదేరింది.
ఎలీసబెతు కూడ ఒక కుమారున్ని కనబోతుందని దేవదూత చెప్పాడు. ఆమెతో మాట్లాడడం మంచిది!
ఆమె అలా అనుకుంటూ తన బంధువురాలింటికి వచ్చేటప్పటికి....
మరియా, దేవుడు నిన్నెంత అద్భుతంగా ఆశీర్వదించాడు. కాని... నా ప్రభువు తల్లి నన్నెందుకు చూడవచ్చిందో ముందు చెప్పు!
ఆ పలకరింపు వినగానే, తన అద్భుత రహస్యం ఎలీసబెతుకు కూడా తెలుపబడిందన్న విషయం మరియకు అర్థమైపోయింది. ఆనందంగా గొంతెత్తి దేవున్ని స్తుతించనారంభించింది.
నా ప్రాణము ప్రభువును ఘనపర్చుచున్నది..... సర్వశక్తిమంతుడు నాకు గొప్ప కార్యములు చేశాడు. ఆయన నామం పరిశుద్ధం .... అంటూ పాడింది.

## ఒక తండ్రి ప్రవచనం

లూకా 1: 57-80, 2:1-5 నుండి










ఆ విధంగా దేవదూత ఆదేశాన్ననుసరించి బిడ్డకు పేరుపెట్టారు. వెంటనే అదే సమయంలో జెకర్యా మాట్లాడగలిగాడు.
ప్రభువైన ఇశ్రాయేలు దేవుడు స్తుతింపబడునుగాక ఆయన తన ప్రజలకు దర్శనమిచ్చి, వారికి విమోచన కలుగజేసెను. ... ఓ శిశువా నీవు సర్వోన్నతుని ప్రవక్తవనబడుదువు. ఆయన మార్గములను సిద్ధపర్చుటకై నీవు ప్రభువునకు ముందుగా నడుతువు.
బిడ్డను చూడవచ్చిన వారంతా తిరిగి తమ తమ ఇండ్లకు వెళ్తూ, జెకర్యా కుమారుని జన్మ సమయంలో జరిగిన వింత సంఘటనలను గూర్చి మాట్లాడుకోసాగారు.
ఆ పేరు .. అదే .. యోహాను అంటే అర్థమేంటి?
'దేవుడు కృప చూపించాడు'. అని దాని భావం. ఆ బిడ్డ విషయంలో దేవునికొక ప్రత్యేక ఉద్దేశం ఉండి ఉండాలి.
నజరేతులోని తన ఇంటికి తిరిగి వచ్చిన మరియ తన బిడ్డ విషయంలో దేవుని ఉద్దేశమేమై ఉంటుందో నని ఆలోచించసాగింది. అయితే ఆమె ఎవరికైతే ప్రధానం చేయబడిందో ఆ యోసేపనే వడ్రింగి మాత్రం పుట్టబోయే శిశువును గూర్చి దేవదూత మరియ కేం చెప్పాడో అర్థం చేసుకోలేకపోయాడు. ఒక నాటిరాత్రి దేవదూత అతని వద్దకు వచ్చి
దేవుడు తన కుమారునికి తల్లిగా ఉండడానికై మరియ నెన్నుకొన్నాడు. ఆ బిడ్డకు మీరు 'యేసు' అనే పేరు పెట్టాలి. ఎందుకంటే తన ప్రజలను వారి పాపాల నుండి ఆయనే రక్షిస్తాడు.


మరునాడు
ఉదయమే యోసేపు మరియను కలవాలని త్వరత్వరగా వెళ్ళాడు.
ఓ మరియా! రాత్రి నా కలలో ఒక దేవదూత కనిపించి నీవు ప్రభువుకు తల్లివి కాబోతున్నావని నాకు చెప్పాడు. నిన్నూ, నీ బిడ్డను సంరక్షించడానికి దేవుడు నన్ను ఏర్పరచుకొన్నాడని ఇప్పుడు నాకర్థమయ్యింది.
ఇక యోసేపు మరియల వివాహం జరిగిపోయింది. వారు యోసేపు పనిచేసే వడ్రంగి దుకాణం ప్రక్కనే ఉండే ఇంట్లో నివసించసాగారు. సాయంత్రం వేళల్లో పనంతా అయిపోయిన తర్వాత మిద్దెమీద కూర్చుండి ఆకాశంలోని నక్షత్రాలను చూస్తూ సేదదీరుతున్న సమయంలో దేవుడు మరియకు చేసిన వాగ్దానం గూర్చి మాట్లాడుకొనేవారు.
కాని ఒకరోజు యోసేపు బజారునుండి వస్తూ ఒక చెడువార్తమోసుకొని వచ్చాడు. దేశంలోని ప్రతిఒక్కరు తమ పేరును, అన్ని వివరాలను నమోదు చేయాలని సీసర్ అగస్టస్ చక్రవర్తి (కైసరు ఔగుస్తు) ఆజ్ఞ జారీచేశాడు. యోసేపు మరియలు దావీదు వంశానికి చెందినవారు గనుక వారు దావీదు పట్టణమైన బెత్లెహేముకు వెళ్ళి తమ పేర్లు నమోదు చేసుకోవాలి.
కాని ఈ సమయంలో నిన్నిలా వదిలి నేను వెళ్ళలేను.
యోసేపూ! నేను కూడ నీతో వస్తాను. ఆందోళన పడవద్దు. దేవుడు మనతో ఉంటాడు.
పేర్లు నమోదు చేసుకొనే కార్యక్రమం త్వరగా ముగించుకోవాలని వారు వెంటనే బయలుదేరారు. దారిలో మరికొందరు వారితో కలిశారు. కాని ప్రయాణం చాలా రోజులు సాగింది. యోసేపు మరియలు వెనబడ్డారు. నెమ్మదిగా ప్రయాణిస్తూ అందరికంటే ఆఖరున బెత్లెహేము చేరుకొన్నారు.
మేము చాలా దూరం ప్రయాణం చేసి వచ్చాము. నా భార్య చాలా అలసిపోయింది. మాకొక గదికావాలి.
అయ్యో! అలాగా! కాని బెత్లెహేము నగరమంతా ప్రజలతో క్రిక్కిరిసిపోయింది. గదులేవీ ఖాళీగా లేవు.


దేవదూతలు గానం చేసిన రాత్రి
లూకా! 1 : 23 - 55 ననుసరించి
నజరేతు నుండి ఎంతో అలసటతో కూడిన ప్రయాణం చేసిన యోసేపు మరియలు బెత్లెహేము చేరుకొన్నారు. కాని పట్టణమంతా ఎంతగా క్రిక్కిరిసి పోయిందంటే సత్రాలలో వారికి చోటు దొరకలేదు.
నా భార్య త్వరలోనే ఒక బిడ్డకు జన్మనివ్వబోతుంది. ఆమె విశ్రాంతి తీసుకోగలిగే చోటు మీదగ్గరలేనే లేదా?
ఈ రాత్రికైతే దొరకదు. కానీ .... ఆగండి .... నా పశువుల పాకలో కొంతభాగం ఖాళీగా ఉంది..... ఒకవేళ.....
దాన్నే తీసుకో యోసేపూ! చాలా రాత్రయ్యింది. నేను విపరీతంగా అలసిపోయాను.
అది నీవుండదగిన స్థలం కాదు మరియా
ఫర్వాలేదు యోసేపూ! మనకే మాత్రం తలదాచుకొనేచోటు దొరికినా నేనెంతో కృతజ్ఞురాలిని!


అదే రోజు రాత్రి కొంతమంది గొఱ్ఱెల కాపరులు ఊరి బయట కొండలలో తమ మందలను కాచుకొంటున్నారు. బెత్లెహేము నగరానికి తరలివచ్చిన జనసమూహం గురించి వారు మాట్లాడుకొంటునారు.
జనసంఖ్య సేకరించడం ద్వార ఇంకా ఎక్కువగ పన్నువసూలు చేయడం కొరకే ఈ విధంగా అందరూ తమ పేర్లు నమోదు చేసుకోవాలని కైసరు ఆజ్ఞ జారీ చేశాడని నేను విన్నాను. మనమీ విదేశీ నియంతల బారినుండి ఎన్నటికీ విడుదల పొందలేమా?
మన కొరకు ఒక విమోచకుని్ని పంపుతానని దేవుడు వాగ్దానం చేశాడు. ఆ రోజు వరకు నేను బ్రతికుండి ఆయనను చూడగలిగేలా చేయమని నా జీవితమంతా దేవున్ని ప్రార్థిస్తూనే ఉన్నాను.
హఠాత్తుగా ఒక గొప్ప వెలుగు గొఱ్ఱెల కాపరుల చుట్టు ప్రకాశించింది.
ఏమిటది?
ఓ దేవా మమ్మల్ని కాపాడు
భయపడకండి. మానవులందరికీ మహానందాన్ని కలిగించె ఒక గొప్ప శుభవార్తను మీకందించడానికి వచ్చాను. దావీదు పట్టణంలో మీ కొరకు ఒక రక్షకుడు జన్మించాడు. ఆయనే ప్రభువైన క్రీస్తు! మీరు ఆ శిశువును ఒక పశువుల పాకలో పండుకొని ఉండడం చూస్తారు.


అప్పుడాకాశంలో ఒక గొప్ప దూతల సమూహం కనిపించింది వారు గాన ప్రతి గానాలతో దేవున్ని స్తుతిస్తున్నారు.
సర్వోన్నతమైన స్థలములలో దేవునికి మహిమయు ఆయన కిష్టులైన మనుషులకు భూమి మీద సమాధానము కలుగుగాక!
దూతలు వెళ్ళిపోయాక ఆ అద్భుతమైన వెలుగు అదృశ్యమయ్యింది. బెత్లెహేము కొండల మీద తిరిగి చీకటి మరియు నిశ్శబ్దం వ్యాపించింది.
నేను చూసిందీ, విన్నదీ నమ్మలేక పోతున్నాను. దేవుడు మన రక్షకున్ని, మన విమోచకున్ని పంపించాడు. ఈ రాత్రే!
మాలాంటి పేద గొర్రెల కాపరులకు ఆ విషయం చెప్పడానికి తన దూతను పంపించడం నా ఆలోచనలకే అందడం లేదు.
మనం రక్షకున్ని ఒక పశువుల తొట్టిలో కనుగొంటామని దూత చెప్పాడు. పదండి మనం బెత్లహేం వెళ్ళి ఆయనను చూచి వద్దాం.
సంభ్రమాశ్చర్యాలతోను చెప్పలేని ఆనందంతోనూ గొర్రెల కాపరులు బెత్లెహేముకు పరుగు పరుగున వెళ్ళారు. ద్వారంలో నుండి లోపలికి వెళ్ళి సత్రం వేపు నడిచారు.
చూడండి ఆ పశువుల పాకలో ఏదో వెలుగుంది.
మన రక్షకుడక్కడున్నాడు! నేనాయనను చూడబోతున్నాను!

# ఒక రాజు జన్మించాడు

(లూకా 2:7, 16-30, మత్తయి 2:1-8 ననుసరించి)

అదొక వింతైన, పవిత్రమైన రాత్రి. ప్రజలతో క్రిక్కిరిసిన బెత్లెహేం నగరం నిద్రిస్తుండగా దేవుని కుమారుడు జన్మించాడు. మరియ తన కుమారున్ని ప్రేమగా పొత్తిగుడ్డలతో చుట్టి పశువుల తొట్టిలో పడుకోబెట్టింది. గొర్రెల కాపరులు వచ్చి ఆయనను అలా చూశారు.







..... తిరిగి తమ మందల వద్దకు వెళ్ళారు. ఆ రాత్రి జరిగిన విషయాలన్నింటిని బట్టి దేవున్ని స్తుతిస్తూనే ఉన్నారు. అదే సమయంలో తూర్పు దిశలో దూరంలో ఉన్న దేశంలో ఆకాశంలో తాము అప్పుడే చూసిన ఒక వింతను గూర్చి జ్ఞానులు మాట్లాడుకుంటున్నారు.
ఆ క్రొత్త నక్షత్రం...... మిగిలిన వాటన్నింటికన్నా ప్రకాశవంతంగా ఉంది. దానికొక ప్రత్యేకమైన అర్థముండవచ్చు. ఏదో ఒక అద్భుతమైన విషయానికది సూచనగా ఉండవచ్చు.
యూదులకు ఒక గొప్ప రాజు జన్మించాడనే విషయానికి అది దేవుని నుండి ఇవ్వబడిన ఒక సూచన.
మనం యెరూషలేముకు వెళ్ళి రాజును చూద్దాం పదండి.
కొన్ని నెలల ప్రయాణం తర్వాత జ్ఞానులు యెరూషలేం చేరుకొన్నారు.
యూదులకు రాజుగా పుట్టినవాన్ని పూజించడానికై మేము వచ్చాం. ఆయనెక్కడున్నాడో దయచేసి చెప్పండి.
మీరు పొరపాటు పడ్డారు. ఈ మధ్యకాలంలో ఇక్కడ, రాజెవరూ జన్మించలేదు.

జ్ఞానులు రాజభవనంలో ఈ విషయమై ఆరాతీసినప్పుడు తన సింహాసనాన్ని కాపాడుకోవడానికి హత్యలు చేసిన రాజైనహేరోదు భయపడ్డాడు. అతడు ప్రధాన యాజకులను శాస్త్రులను పిలిపించాడు.









# రాత్రివేళ ప్రయాణం

మత్తయి 2:9-14 నుండి

హేరోదు సూచనలననుసరించి జ్ఞానులు బెత్లెహేముకు ప్రయాణమయ్యారు. వారు యెరూషలేం నుండి బయలుదేరగానే తూర్పున వారు చూచిన నక్షత్రం మళ్ళీ కనబడింది. వారినది బెత్లెహేముకు నడిపించింది. అక్కడ.......




ప్రముఖుల వలె కనిపిస్తున్న నూతన వ్యక్తులు యోసేపు మరియలు నివసిస్తున్న ఇంటి ముందుకు వచ్చి ఆగడం చూసిన బెత్లెహేం వాసులు ఆశ్చర్యపడ్డారు. తమ రాకకు కారణం జ్ఞానులు వివరించిన తర్వాత వారు లోనికి ఆహ్వానించబడ్డారు. అక్కడ వారు బాలయేసు ముందు మోకరించారు.




ఆ రోజు రాత్రి జ్ఞానులు తమ తిరుగు ప్రయాణానికి ఏర్పాట్లు చేసుకొంటున్నారు.
మనం యెరూషలేముకు తిరిగివెళ్ళి రాజైన హేరోదుకు ఈ శిశువు అ చూకీ చెప్పగలము గనుక నాకు సంతోషంగా ఉంది


మరునాటి ఉదయం ....
నాకొక కలవచ్చింది.
నేను కూడ కలగన్నాను. నా కలలో మనం తిరిగి యెరూషలేముకు వెళ్ళవద్దని దేవుడు హెచ్చరించాడు. ఎందుకంటే హేరోదు అసూయతో ఈ శిశువును సంహరించాలని అనుకొంటున్నాడు.


నాకూ అదే కలవచ్చింది! హేరోదు మన ద్వారా ఏ విషయాన్నీ కనుక్కోలేడు. మనం వేరే దారిన ఇంటికి తిరిగి వెళ్దాం.


హేరోదు ఆగ్రహం గూర్చి కేవలం జ్ఞానులు మాత్రమే హెచ్చరించబడలేదు. ఒక దేవదూత యోసేపుకు కూడా దర్శనమిచ్చాడు........
మరియా! మనం వెంటనే ఇక్కడనుండి తప్పించుకొని ఐగుప్తుకు పోవాలని ఒక దేవదూత నాతో చెప్పాడు. హేరోదు యేసును చంపాలనుకొంటున్నాడు.
యేసును చంపడమా! అయ్యో... వద్దు వద్దు!
మధ్య రాత్రివేళ యోసేపు మరియలు బాలయేసును వెంట తీసుకొని నిశ్శబ్దంగా నగరం వదిలి వెళ్ళారు.
యెరూషలేంలో, జ్ఞానులు తిరిగివస్తారని హేరోదు ఎదురుచూశాడు. వారు రాకపోవడంతో ఆ శిశువును తన నుండి రక్షించడానికి వారు ప్రయత్నిస్తున్నారని అనుమానించాడు.
నా సింహాసనాన్ని అధిష్ఠించగలుగునట్లు ఆ శిశువు ఎంత మాత్రం జీవించడు. అతడు తప్పించుకోకుండా నేను బెత్లెహేంలోని ప్రతి శిశువును సంహరిస్తాను.

## దేవాలయంలో బాలుడు

మత్తయి 2:16-23; లూకా 2:40-52 నుండి

తన సింహాసనాన్ని బాలయేసు ఆక్రమిస్తాడన్న భయంతో బెత్లెహేంలోని మగ శిశువులందరిని చంపేయాలని హేరోదు ఆజ్ఞాపించాడు. కాని యోసేపు మరియలు యేసుతో ఐగుప్తుకు తప్పించుకొని పోయారు. కొన్ని నెలల తర్వాత, హేరోదు మరణించాడనీ యేసును నజరేతులోని వారి ఇంటికి తీసుకొనివెళ్తే అపాయమేమీ లేదనీ ఒక దేవదూత యోసేపుకు చెప్పాడు.




యేసేపు తన వడ్రంగి పనుల దుకాణాన్ని ప్రా ంభించాడు. ఏళ్ళు గడుస్తుంటే యేసు అతనికి సహాయం చేయడం నేర్చుకొన్నాడు. పనమంతా పని అయిపోయిన తర్వాత యేసు నగర ప్రముఖుల మాటలు వింటూ ఉండేవాడు.
రాజైన దావీదు కాలంలో మనమే పాలకులం
అవును. కాని ఆ రోజులలో ప్రజలు దేవునికి విధేయులయ్యే వారు. ఇప్పుడు అధికశాతం ప్రజలు ఆయన ఆజ్ఞలను నిర్లక్ష్యం చేస్తున్నారు.


అయితే యోసేపు మరియలు దేవుని ఆజ్ఞలకు లోబడేవారు. మరియు వాటికి లోబడాలని యేసుకు కూడ బోధించేవారు. ప్రతి ఏడాది వసంతకాలంలో వారు యెరూషలేముకు వెళ్ళి పస్కా పండుగనాచరించేవారు. తమ పూర్వీకులను ఐగుప్తు దాస్యం నుండి విమోచించినందుకు దేవునికి కృతజ్ఞతలు చెల్లించేవారు. నజరేతునుండి సాగి వెళ్ళే ప్రజావాహినిలో యేసుకన్నా సంతోషంగా ఉల్లాసంగా ఎవరూ ఉండేవారు కాదు.


ఆ సంవత్సరం దేవాలయంలో వారు ఆరాధిస్తుండగా తన మనసులోని ప్రశ్నలన్నింటిని గూర్చి తలపోస్తూ యూదా మత బోధకులను అడగాలని యేసు అనుకొన్నాడు.


పండగ అయిపోయిన తర్వాత ప్రజలు తిరిగి తమ ఇండ్లకు వెళ్తున్నారు. దారిలో రాత్రివేళ ఒక చోట విడిదిచేశారు.
యోసేపూ, యేసు ఎక్కడ?
అతడు తనస్నేహితులతో ఉన్నాడు. నేను చూస్తాను...







యేసు యోసేపు మరియలతో తిరిగి నజరేతుకు వచ్చాడు. అక్కడ ఆయన 30 ఏళ్ళ వయసు వచ్చేదాకా ఉన్నాడు. ఆయన పొడుగ్గా బలంగా ఆరోగ్యంగా ఎదిగాడు.
నజరేతులోని వారంతా ఆయన నిష్టపడేవారు. దేవుడు కూడ ఆయనను బట్టి సంతోషించాడు. అక్కడికి 70 మైళ్ళ దూరాన మృత సముద్రం దగ్గరి అరణ్యంలో సుమారుగా అదే వయసు గల వ్యక్తి తను జన్మించక ముందే తనకొరకు నిర్దేశించబడిన పని కొరకు సిద్ధపడుతున్నాడు.



## శోధన

లూకా 3:1-4; 4 నుండి







ఒక ప్రవక్త లాగ కనిపిస్తూ బోధిస్తున్న యువకుని గూర్చిన వార్త ఆ ప్రాంతమంతటా వ్యాపించింది. బాప్తిస్మమిచ్చు యోహాను అని పిలువబడే ఆ వ్యక్తి మాటలు వినడానికి ప్రజలు యెరూషలేం నుండి తరలివచ్చారు. కొంతమంది కేవలం కుతూహలంతో వచ్చారు. కాని యోహానుకు వారి ఆలోచనలు తెలుసు.
మీరు యూదులైనంత మాత్రాన దేవుని రాజ్యంలోకి ప్రవేశిస్తామని అనుకొంటున్నారా? లేదు! అది జరగదు. మీరు తప్పక పశ్చాత్తాపపడాలి.


ఎగతాళి చేసిన వారు వెళ్ళిపోయారు కాని చాలామంది ఆసక్తితో వినేవారు. ఒకనాడు యొర్దానునది తీరంలో ప్రజలు గుమిగూడారు.
దేవుడు మాకు వాగ్దానం చేసిన రక్షకునివి నీవేనా?
కాదు! నేను నీటితో బాప్తిస్మమిస్తాను. కాని ఆయన దేవుని పరిశుద్ధాత్మతో బాప్తిస్మమిస్తాడు. మిమ్మల్ని మీరు సిద్ధపర్చుకోండి రక్షకుడు వస్తున్నాడు.


అయితే తాను ఎవరిగురించైతే మాట్లాడుతున్నాడో ఆయన ఆ గుంపులోనే ఉన్న విషయం యోహానుకు తెలియదు. అతని మాటలు వినడానికై యేసు నజరేతునుండి వచ్చాడు. తనకు బాప్తిస్మమివ్వమని అడిగాడు.
నీవు బాప్తిస్మం కొరకు నా దగ్గరికొచ్చావా? నేనే నీ చేత బాప్తిస్మం పొందవల్సిన వాడిని.
మనం దేవుని రాజ్యానికి సంబందించిన వారమని చెప్పగల్గడం మంచిది యోహానూ!


కాబట్టి యోహాను యేసుకు బాప్తిస్మమిచ్చాడు. యేసు నీళ్లలో నుండి డయటకు రాగానే పరిశుద్ధాత్మ పావురం రూపంలో ఆయన మీద వాలింది. అప్పుడు ఆకాశం నుండి ఒక స్వరం ఇలా వినబడింది.
"ఈయన నా ప్రియకుమారుడు ఈయన యందు నేనానందిస్తున్నాను".
అక్కడున్న ప్రజలకు ఏం జరిగిందో అర్థం కాలేదు. తమ రక్షకున్ని చూశామన్న విషయం గ్రహించకుండానే ఇండ్లకు తిరిగి వెళ్ళారు. యెహాహాను బోధిన్తానే ఉన్నాడు. మీ పాపముల విషయంలో మారు మనస్సు పొందండి. దేవుని రాజ్యం ఎంతో త్వరగా రాబోతుంది.
యేసుక్కైతే ఆయన తండ్రి పలికిన మాటలు ఆమోదముద్రకు సూచనగా ఉన్నాయి. మరియు దేవుడాయనను ఏ పని నిమిత్తం పంపాడో ఆ పనిలో సహాయ పడతాడన్న నిశ్చయతను పరిశుద్ధాత్మవరం కలిగించింది. ఆయన అరణ్యంలోకి ఒంటరిగా వెళ్ళాడు. దేవుని రాజ్యం స్థాపించే ప్రణాళికను గూర్చి ఆక్కడ ఆలోచించాలనుకున్నాడు.
నలభైరోజుల తర్వాత యేసు ఆకలిగా ఉన్నాడు. ఆయన ఆహారం గూర్చి ఆలోచిస్తుండగా అపవాది స్వరం వినబడింది. ఆయన దైవశక్తిని స్వంత ప్రయోజనానికి వాడుకోవల్సిందిగా వాడు శోధించాడు. "నీవు నిజంగా దేవుని కుమారునివైతే ఈ రాయిని రొట్టెగా మార్చుకో. తన ప్రియ కుమారుడు ఆకలితో అలమటించాలని దేవుడనుకోడు అన్నాడు.
"మనషుడు రొట్టె వలన మాత్రమే కాదు కాని దేవుని వాక్యం వలన జీవిస్తాడు.
సాతాను అంత తొందరగా ఆశవదులుకోలేదు. మళ్ళీ ప్రయత్నించాడు. ఈ సారి మరింత శక్తివంతంగా శోధించాడు.


యేసు దేవుని కార్యాన్ని నెరవేర్చకుండా నిరోధించేందుకు, సాతాను ఈలోక అధికారాన్ని తన స్వంతం చేసుకోవల్సిందిగా యేసును శోధించాడు. కాని యేసు నిరాకరించాడు. సాతాను మళ్ళీ శోధించాడు. ఏదైనా సంచలనం కలిగించే పనిని చేసి పేరు ప్రఖ్యాతులు ఆర్జించవల్సిందిగా పురికొల్పాడు.
"నీవు దేవుని కుమారుడవైతే ఈ దేవాలయ శిఖరమునుండి కిందికి దూకు మనుషులు నీ దైవశక్తిని చూస్తారు. దేవదూతలు నిన్ను చేతులతో ఎత్తుకొంటారు..
ప్రభునైన నీ దేవుని శోదింపవలదని దేవుని వాక్యంలో వ్రాయబడి ఉంది.


ప్రతి శోధనను ఎదుర్కొని జయించిన తర్వాత యేసు అరణ్యం వదిలి యోర్దాను దాటి బేతనియ అనే గ్రామానికి వెళ్ళాడు.


యేసు బేతనియలో ప్రవేశించగానే బాప్తీస్మమిచ్చు యోహాను అంద్రెయ, యోహాను అను తన ఇద్దరు శిష్యులకు ఆయనను చూపించి, మీతో నేను చెప్పిన రక్షకుడు ఆయనే
ఆ ఇద్దరు వెంటనే యేసును వెంబడించారు.
బోధకుడా మేము నీతో మాట్లాడవచ్చా?
ఆ( మాట్లాడవచ్చు! నేను బసచేసిన చోటికి నాతోపాటు రండి.
యేసు మాట్లాడుతుండగా వినడం ఎంత అద్భుతమైన అనుభవమంటే అంద్రెయ యేసు మాటలు వింటూ కొన్ని గంటలపాటు అన్నీ మర్చిపోయాడు. హఠాత్తుగా....
నా సహోదరుడు! బాప్తీస్మమిచ్చు యోహాను మాటలు వినడానికి నాతోపాటు కపెర్నహూము నుండి ఇక్కడికి వచ్చాడు.
అంద్రెయ తాను, తన సహోదరునితో కలిసి నివసించే ఇంటికి పరుగెత్తుకొని వెళ్ళాడు.
సీమోనూ, నేను రక్షకుని కనుగొన్నాను.


సీమోను ఆసక్తితో కుతూహలంతో ఆంద్రెయ వెంట వెళ్ళాడు.
ఇతడు నా సహోదరుడైన సీమోను.
అవును నీవు సీమోనువు కాని ఇప్పటినుండి పేతురు అని పిలువబడతావు. ఎందకంటే నీవు రాయివంటి వాడవు.
మరునాడు యేసు గలియకు ఉత్తర దిక్కున వెళ్ళి మరొక యౌవనస్థుని పిలిచి తనకు శిష్యునిగా ఉంటూ తనను వెంబడిచమన్నాడు. అతని పేరు ఫిలిప్పు.
ఫిలిప్పు యేసు ఆహ్వానాన్ని అందుకొన్నిడు. అంద్రెయ లాగ అతడు కూడ ఆ శుభవార్తను ఇతరులకు చెప్పాలని అనుకున్నాడు. కాబట్టి త్వర త్వరగా ఒక స్నేహితని వద్దకు వెళ్ళాడు.
నతానియేలూ! నాతోరా! నేను రక్షకుని కనుగొన్నాను. ఆయన నజరేయుడైన యేసు.
నజరేతా?! మంచిదేదైనా ఆ ఊరినుండి వస్తుందా?
నీవు చెప్పేది ఒకవేళ నిజమే అయితే ఆయనను వెంబడించడానికి అందరు తమకున్నదంతా వదులుకొని వస్తారు.
నివే వచ్చి చూడు!
నతనియేలు చేసును చూశాడు. అయిన అతనికింకా నమ్మకం కలగలేదు. అప్పుడు యేసు మాట్లాడాడు.

# ఆరు నీటి బానలు

యోహాను 1:47-51; 2:1-11, 23-25; 3:1,2 నుండి




వారా పట్టణం చేరగానే యేసు స్నేహితుడు వారికి ఎదురొచ్చాడు.
దయచేసి నాపెళ్ళి విందుకు రండి! మీ అమ్మకూడ అక్కడే ఉంటుంది.
తప్పకుండా! మేము కూడా నీ సంతోషంలో పాలుపంచుకొంటాం.
విందు జరుగుతుండగా, పెండ్లి కుమారున్ని కలవరపెట్టే ఒక విషయాన్ని ఆమె యేసుతో చెప్పింది. తర్వాత పనివాళ్ళ దగ్గరకు వెళ్ళి
ఆయన మీకేం చెప్తే అది చేయండి.
ఈ బానలను నీటితో నింపండి.
నీళ్ళెందుకు? మాకు కావల్సింది ద్రాక్షరసం కదా.
కాని యేసులో ఒక వింతగొలిపే అధికారాన్ని పనివాళ్ళు చూశారు. అందువల్ల ఆయన చెప్పినట్లు చేశారు.
ఇప్పుడు దానిలో నుండి కొంత విందు నిర్వాహకుని వద్దకు తీసుకొని వెళ్ళండి.
ఎందుకు...... ఇది ద్రాక్షరసం! ఇదొక అద్భుతం!
ఈయన దేవుని ప్రవక్తయై ఉండాలి. సాధారణ మానవులెవరూ ఇటువంటి పని చేయలేరు.




యేసు జనంతో క్రిక్కిరిసిన వీధులగుండా నడుస్తూ కుంటి వారిని, రోగులను స్వస్థపర్చసాగాడు.






# న్యాయమూర్తి సమస్య

యోహాను 3:3-4:6 నుండి

యూదా వారి ఉన్నత న్యాయస్థానంలో న్యాయమూర్తిగా పనిచేసే నికోదేమనే వ్యక్తికి తనంతట తాను సరిష్కరించుకోలేని సమస్య వచ్చింది. "రోమీయులను పారద్రోలి పాలస్తీనాలో దేవుని రాజ్యాన్ని స్థాపించగల రక్షకుడు యేసేనా?" అని యోరూషలేంలోని ప్రజలు అడుగుతున్నారు.

నికోదేముకు ఆ విషయం నిశ్చయంగా తెలియదు. దేవుని రాజ్యంలోకి ప్రవేశిచాలంటే ఒక మనిషి ఏం చేయాలో కనుక్కోవాలని అతడనుకొన్నాడు. అందుకే రాత్రివేళ రహస్యంగా యేసు బసచేస్తున్న చోటికి అతడు వెళ్ళాడు. అయితే అతడు ప్రశ్నించక ముందే యేసు ఆప్రశ్నకు జవాబిచ్చాడు.




నీవొకసారి ఈ లోకపు తల్లిదండ్రులకు జన్మించావు. కాని దేవుని రాజ్యంలో నీవు నివసించాలంటే దేవుని ఆత్మలో నీవు తిరిగి జన్మించాలి.
నాకర్థం కాలేదు.
నీవు గాలిని చూడలేవు కాని అది చేసే పనులను చూడగలవు. నీవు దేవుని ఆత్మను చూడలేవు గాని ఒక వ్యక్తి జీవన విధానాన్ని బట్టి అతడు తిరిగి జన్మించాడా లేదా తన హృదయంలో దేవుని ఆత్మను కలిగి ఉన్నాడా లేదా అని చెప్పవచ్చు. దేవుడు ఈ లోకాన్ని ప్రేమిస్తున్నాడు. అందుకే నాయందు విశ్వాసముంచే వారందరికి ఈ నూతన జీవాన్ని ఇవ్వడానికి ఆయన నన్ను పంపాడు.
నికోదేము వెళ్ళిపోయాడు. అతనికి ఇంకా సందేహం వీడి పోలేదు. కాని యేసును గూర్చి ఆయన బోధలను గూర్చి ఇంకా నేర్చుకోవాలని అనుకొన్నాడు.
యెరూషలేంలోని ప్రజలలో చాలా మంది తనను రక్షకునిగా అంగీకరించడానికి సిద్ధంగా లేరని యేసు గమనించాడు. కాబట్టి ఆయన పట్టణాన్ని వదిలి వెళ్ళాడు. యూదయలోని ప్రజలకు ఆయన దేవుని రాజ్యం గూర్చి బోధించాడు. దానిలోకి ప్రవేశించాలంటే ఏం చేయాలో వారికి తెలియజేశాడు. అక్కడ ప్రజలు ఆసక్తితో విన్నారు.
ఈ బోధకుడు ప్రవక్తలందరికన్నా గొప్పవాడు.
యేసు యూదయలో విజయపంతంగా సేవచేస్తున్న వార్త బాప్తిస్మమిచ్చు యోహానుకు చేరింది.
ఆయనకు త్రోవను సిద్ధపర్చే కార్యాన్ని నేను పూర్తిచేయగలిగినందుకు దేవునికి వందనాలు చెల్లిస్తున్నాను. యేసు ప్రభావం ఇంకా పెరగాలి. నాది ఇంకా తగ్గిపోవాలి.


కొన్ని రోజుల తర్వాత యేసు తన నమ్మకమైన స్నేహితుని గూర్చిన వార్త విన్నాడు.
ఒక విప్లవం లేవదీసే ప్రయత్నం చేసినందున బాప్తిస్మమిచ్చు యోహానును హేరోదు చెఱసాలలో వేయించాడు.
విప్లవమా? కాదు.... అసలు కారణమేమిటంటే, హేరోదు తన సోదరుని భార్యను పెళ్ళిచేసుకొన్నప్పుడు యోహాను దానిని ఖండించాడు.
అది జరిగిన వెంటనే యేసు తన పరిచర్యను మరొక ప్రాంతంలో కూడా విస్తరించాలని నిర్ణయించుకొన్నాడు. సమరయకు ఉత్తరాన ఉండే గలిలయకు ప్రయాణమయ్యాడు.
వారు సమరయలోని ఒక పట్టణాన్ని సమీపించగానే ఆహారం కొనుక్కొని రావడానికి శిష్యులను ముందుగా పంపిచాడు.
సమరయ ద్వారా వెళ్తే గలిలయకు దగ్గరి దారి అవుతుంది. త్వరగా వెళ్ళొచ్చు. కాని అది ఎంతవరకు తగినదో నాకు తెలియదు. సమరయులు యూదులమైన మనలను అసహ్యించుకొంటారు.
యేసు ఒక బావి ప్రక్కనే విశ్రమించాడు. ఒకస్త్రీ నీటి కొరకు ఒక కుండతో అక్కడికి వచ్చింది.
ఇతను యూదుని వలె ఉన్నాడే! సమరయులు యూదులు రావడం ఇష్టపడరని ఈయనకు తెలియదా?.......

# శత్రువు పరిహద్దులలో

యోహాను 4:6-44; లూకా 4:16-28 నుండి

సుమారుగా 500 సంవత్సరాలనుండి యూదులు మరియు సమరయులు పరస్పరం బద్ధ శత్రువులు. కాబట్టి యేసు దాహానికి కొన్ని నీళ్ళివ్వమని సమరయ స్త్రీని అడిగినప్పుడు ఆమె చాలా ఆశ్చర్యపడింది.






ఆ స్త్రీ ఇంకా ఊర్లో ఉండగానే యేసు శిష్యులు ఆహారం కొనుక్కొని వచ్చి తినడానికి ఆయనను పిలిచారు.







నజరేతు పట్టణంలో సబ్బాతు దినాన ఆయన సినగోగుకు వెళ్లాడు. అక్కడ, యెషయా గ్రంథంలో మెస్సయ్యా రాకను గూర్చి వ్రాయబడిన వాక్యం చదివాడు. ఆ తర్వాత కూర్చొని బోధించనారంభించాడు.
ఈ రోజు ఈ వాక్యం నెరవేరడం మీరు విన్నారు.
నీవు మెస్సయ్యావా? ఎలా? నీవు కేవలం నజరేతుకు చెందినవడ్లవాని కుమారునివి
ఏ ప్రవక్తకూడ తన స్వదేశంలో మెప్పు పొందడు. జ్ఞాపకం చేసుకొండి. ఎలీషా దినములలో ఇశ్రాయేలులో చాలా మంది కుష్ఠురోగులుండేవారు. కాని ప్రవక్త ఒక్కడినే బాగు చేశాడు. అది కూడ విదేశీయుడైన నామానును.
దేవుడు ప్రత్యేకపర్చుకొన్న తమ కన్నా బయటివారికే ఎక్కువమేలు చేస్తాడన్న ఆ భావన, అక్కడ ఆరాధనకు వచ్చినవారిని కోపోద్రేకులను చేసింది.
అతన్ని ఊర్లోనుండి వెళ్ళగొట్టండి!
అతన్ని చంపేయండి.


కాని...... యేసు వారివైపు తిరిగి ముప్పై ఏళ్ళుగా తనను ఎరిగిన వారి ముఖాలలోకి సూటిగా చూశాడు. తర్వాత నెమ్మదిగా వారి మధ్య నుండి నడిచివెళ్ళాడు ఆశ్చర్యకరంగా ఒక్కరు కూడ ఆయనను తాకడానికి సాహసించలేదు.
యేసు, నజరేతునుండి కపెర్నహూముకు గలిలయ సముద్రం మీదుగా వెళ్ళాడు. అక్కడ అంతకు ముందు తాను యొర్దాను తీరంలో కలుసుకొన్న సహోదరులను చూశాడు.
పేతురూ, అంద్రెయా, నాతో రండి. నేను మిమ్ములను మనుషులను పట్టే జాలరులనుగా చేస్తాను
వారు తమ వలలు వదిలిపెట్టి వెంటనే యేసును వెంబడించారు. సముద్ర తీరంలో దూరాన మరో ఇద్దరు స్నేహితులను ఆయన చూశాడు. వారు యాకోబు, యోహానులు.
నాతో రండి. నాకు శిష్యులుగా ఉండండి.

# పై కప్పు ద్వారా

మార్కు 2:1-12 నుండి







ప్రజలంతా విస్మయమొందారు. కాని కుతూహలంతో యేసు మాటలు వినాలని వచ్చిన పరిసయ్యులకు మాత్రం బాగా కోపమొచ్చింది.
పాపాలను క్షమిస్తున్నట్లుగా నటించే ఈ వ్యక్తి ఎవరు?
తానేదో దేవుడినన్నట్లుగా ప్రవర్తించడానికి అతనికెంత ధైర్యం!
* పరిసయ్యులంటే - దేవుడు మోషే ద్వారా ఇచ్చిన ధర్మశాస్త్రాన్ని మాత్రమే గాక తాము స్వంతగా తయారుచేసిన వందలాది నియమాలను అంటే - సబ్బాతు దినాన ఎంత దూరం నడవొచ్చు వంటివి తు॥ చ॥ తప్పకుండి అనుసరించాలని నమ్మేవారు. వారి నియమాలను అనుసరించడం కన్నా ఇతరులకు సహాయపడడానికే యేసు ప్రాధాన్యతనిస్తాడు గనుక పరిసయ్యులు ఆయనకు వ్యతిరేకులయ్యారు.
పరిసయ్యుల ఆలోచనలను యేసు గ్రహించాడు.
ఏది సులభం? మంచంపట్టిన రోగితో "నీపాపాలు క్షమించబడ్డాయి" అని చెప్పడమా? లేక "లేచి నీ పరుపెత్తుకొని నడువు" అని చెప్పడమా?
ఆ రెండూ చేయగల దైవశక్తి నాకుందని అందరూ తెలుసుకోగలుగునట్లు చెప్తున్నాను "లేచి నీ పరుపెత్తుకొని నీ ఇంటికి వెళ్ళు".


నా పాపాలు క్షమించబడ్డాయి! నేను స్వస్థత పొందాను! దేవునికి మహిమ కలుగునుగాక.


నేనిటువంటిదెన్నడూ చూడలేదు.
నేను కూడ! కాని తాను మెస్సయ్యా అని మనం నమ్మాలని అతడనుకుంటున్నట్లయితే రోమా ప్రభుత్వాన్ని పడదోసే పని ఏదైనా ఎందుకు చేయడు?


యేసు అంతవరకు బోధిస్తూ కూర్చున్న ఇంటిలోనుండి బయలుదేరి ముందుకు వెళ్ళాడు. పట్టణ ద్వారం వద్ద సుంకము వసూలు చేసే వారిని దాటి వెళ్తుండగా........
పన్ను వసూలు చేసే మీరంతా దొంగలు మరియు దోచుకొనే వారు. నేనంత పన్నుకట్టలేనని నీకు తెలుసు
నీవది ఎలాగైనా కట్టడం మంచిది. రోమా సామ్రాజ్యపు అధికారం, శక్తి నా వెనక ఉందని గుర్తుంచుకో.

## ఒక మనిషి జవాబు

మత్తయి 9:9-13; 12:9-14 నుండి

కపెర్నహూమంతటిలో మత్తయి కంటే ఎక్కువగా ద్వేషించబడే యూదుడెవరూ లేరు. అతడు రోమీయుల పక్షాన పన్ను వసూలు చేసేవాడు. ఒకనాడు అతడు ఒక వ్యాపారస్తునితో పన్ను విషయంలో వాదిస్తుండగా యేసు ఆ మార్గాన వెళ్తున్నాడు. అందరిచేత ద్వేషించబడుతున్న అతని కళ్ళలోకి ఆయన సూటిగా చూశాడు.



అక్కడున్న గుంపంతా ఆశ్చర్యపడుతుండగా మత్తయి వెంటనే తన పని వదిలిపెట్టి యేసును వెంబడించాడు.







ఆ ప్రశ్నకు తన శిష్యులకు బదులుగా యేసు సమాధానమిచ్చాడు.







సబ్బాతు దినాన స్వస్థపర్చడం నియమానుసారమైన పనియేనా?
మీలో ఎవరి గొఱ్ఱె అయినా సబ్బాతు దినాన గోతిలో పడితే దానిని బయటకు తీయరా? ఒక మనిషి గొఱ్ఱెకంటె విలువైన వాడు కాదా? మీ ప్రశ్నకు నా జవాబదే. సబ్బాతు దినాన మంచి చేయడం సబబే.


తర్వాత ఆ పరిసయ్యులందరి ముందు తన చేతిని చాపమని ఆయన ఊచచెయ్యి గలవానికి చెప్పాడు. అతడు చాపినప్పుడు..
నా చెయ్యి తిరిగి మామూలుగా బలంగా అయ్యింది. దేవుడు నా ప్రార్థనలకు జవాబిచ్చాడు.


ఆయన ముందు ఓడిపోయిన పరిసయ్యులు మరింత కోపోద్రేకులై బయటకు వెళ్ళిపోయారు.
ఇతన్ని మనం సంహరించాలి. ఎంత త్వరగా అయితే అంత మంచిది.
నీవన్నది నిజమే. కాని అతనికి వ్యతిరేకంగా మనకు గట్టి సాక్ష్యం లభించాలి లేకపోతే ఈ జనవాహిని మనమీదికి తిరగబడతారు.

# కొండమీది ప్రసంగం.

లూకా 6:12-16; మత్తయి 5; 6; 7; 8; 5-13; 13, 45, 46
మార్కు 4:35-37

పరిసయ్యులు తన ప్రాణం తీయడానికి కుట్ర పన్నుతున్నారని యేసుకు తెలుసు. కాని ఏ పని నిమిత్తమైతే దేవుడు తనను పంపించాడో, ఆ పని చేయకుండా అది ఆయనను నిరోధించలేకపోయింది. ఆయన దగ్గరలో ఉన్న ఒక కొండమీదికి వెళ్ళి రాత్రంతా ప్రార్థనలో గడిపారు.




మరునాడు ఉదయం ఆయన తన శిష్యులను పిలిచాడు. ఆ గుంపులో నుండి పన్నెండు మందిని తనకు పూర్తికాలం సహాయమందించే శిష్యులుగా ఏర్పరచుకొన్నాడు: వారు -సీమోను పేతురు, అంద్రెయ, యాకోబు, యోహాను, ఫిలిప్పునతనియేలు, బర్తలొమయి, మత్తయి, తోమా, అల్ఫయి కుమారుడగు యాకోబు, తద్దయి, జెలోతె అనబడిన సీమోను, మరియు ఇస్కరియోతు యూదా.
వీరు పన్నెండుగురు అపొస్తలులుగా పిలువబడ్డారు.



వారా కొండదిగి వస్తున్నప్పుడు ఒక పెద్ద జనసమూహం యేసుకొరకు ఎదురుచూస్తూ కనిపించింది. కాబట్టి అక్కడే ఆ కొండమీద యేసు బోధించనారంభించాడు. ఆ ప్రసంగంలో దేవుని రాజ్యవారసులు ఏవిధంగా ఉంటారో వివరించాడు. కనికరము గలవారు ధన్యులు వారు కనికరము పొందుదురు హృదయ శుద్ధిగలవారు ధన్యులు వారు దేవుని చూచెదరు. సమాధాన పర్చువారు ధన్యులు వారు దేవుని కుమారులనబడుదురు. మీరు లోకమునకు వెలుగై ఉన్నారు. మీ వెలుగును మనుషుల యెదుట ప్రకాశింపనియ్యుడి. మీరు చేసే మంచి పనులను చూసినవారు పరలోకమందున్న మీ తండ్రిని మహిమపరుస్తారు. మీ శత్రువులను ప్రేమించండి. మిమ్ములను శపించేవారిని దీవించండి. మిమ్మల్ని అసహ్యించుకొనేవారికి మేలు చేయండి. ఏకారణం లేకుండా మిమ్మల్ని ద్వేషించి, హింసించే వారి కొరకు ప్రార్థన చేయండి. అప్పుడు మీరు పరలోకమందున్న మీ తండ్రికి కుమారులని అందరు తెలుసుకుంటారు. ఆయన చెడ్డవారి మీదను మంచివారి మీదను తన సూర్యుని ఉదయింపజేసి నీతిమంతుల మీదను అనీతిమంతులమీదను వర్షము కురింపించుచున్నాడు.

మనుష్యులు మీకు ఏమిచేయాలని కోరుతున్నారో దానినే మీరు వారికి చేయండి. ఇది ధర్మశాస్త్రమును ప్రవక్తల ఉపదేశమునై యున్నది. (పూర్తి ప్రసంగంమత్తయి, 5, 6, 7 అధ్యాయాలలో ఉంది.)




ప్రసంగమైపోయిన తర్వాత యేసు తన శిష్యులను తిరిగి కపెర్నహూముకు తీసుకొని వెళ్ళాడు. వారు పట్టణంలో ప్రవేశిస్తుండగా రోమా సైన్యంలో పనిచేసే ఒక అధికారి వారినాపాడు.
యేసూ నా పనివాడు అనారోగ్యంగా ఉన్నాడు. దయచేసి అతన్ని బాగుచేస్తారా?
నేను నీతోపాటు వస్తాను.
నీవు నా ఇంట్లోకి ప్రవేశించగల అర్హత నాకు లేదు. కాని నీవొక మాట సెలవిస్తే చాలు నా దాసుడు బాగుపడతాడని నాకు తెలుసు.
ఇశ్రాయేలీయులందరిలో ఇంత విశ్వాసము గల వారినెవరినీ నేను చూడలేదు. నీ ఇంటికి తిరిగి వెళ్ళు నీ విశ్వాసం చొప్పున నీకు జరుగుతుంది.
ఆ అధికారి త్వరత్వరగా ఇంటికెళ్ళాడు.
అయ్యా చూడు నేను ఆరోగ్యంగా ఉన్నాను. హఠాత్తుగా కొన్ని నిముషాల క్రితమే స్వస్థత కలిగింది.
నీకాశ్చర్యం కలగడం లేదా?
లేదు! ఎందుకంటే యేసు నిన్ను స్వస్థపరుస్తాడని నేను నమ్మాను.


పరిసయ్యులు యేసునుచంపాలని ఇంకా కుట్రపన్నుతున్నా, ఆయన కపెర్నహూములో బోధిస్తూనే ఉన్నాడు. ఒకనాడు ఎంతపెద్ద జనసమూహం ఆయన మాటలు వినడానికి వచ్చిందంటే ఆయన ఒక పడవనెక్కి ఒడ్డునుండి దూరంగా వెళ్ళి వారికి బోధించవల్సివచ్చింది.


ఒక వ్యాపారి అసాధారణమైన ఒక మంచి విలువైన ముత్యాన్ని కనుగొన్నాడు. అతడు దానిని స్వంతం చేసుకోవాలనుకున్నాడు. కాబట్టి తనకున్నదంతా అమ్మి దాన్ని కొన్నాడు. దేవుని రాజ్యం ఆ ముత్యం వంటిది.... దాన్ని సంపాదించడానికి ఉన్నదంతా వెచ్చించినా తగిందే.


సాయంకాలమైనప్పుడు, సరస్సు అవతలి ఒడ్డుకు వెళ్ళమని యేసు తన శిష్యులకు తెలిపాడు.
హఠాత్తుగా తుఫాను చెలరేగే సూచనలున్నాయి.

సముద్రతీరంలో ఉన్నాది.







శిష్యులంతా భయంతో యేసునొద్దకు పరుగెత్తారు.
బోధకుడా మేం మునిగిపోతున్నాం నీకు చింతలేదా?
యేసు లేచి తుఫానును చూశాడు.
ఊరుకో! నిశ్శబ్దంగా ఉండు.
వెంటనే గాలి నిమ్మళించింది. అలలు రేగడం ఆగిపోయింది.
ఈయన ఎలాంటి వాడు?! గాలి, సముద్రం ఈయనకు లోబడుతున్నాయి.
ఉదయమైనప్పుడు ఆ పడవ తీరానికి చేరింది. యేసు మరియు ఆయన శిష్యులు ఒడ్డున నడుస్తుండగా అపవిత్రాత్మపట్టిన ఒక వ్యక్తి యేసును ఎదుర్కొన వచ్చాడు.
అ







కొంతసేపైన తర్వాత యేసు మరియు ఆయన శిష్యులు కపెర్నహూముకు తిరిగి ప్రయాణమయ్యారు. తిరిగి ఒక పెద్ద జనసమూహం యేసు మాటలు వినడానికి గుమిగూడారు. యేసు బోధించడం ప్రారంభించగానే సినగోగు (సమాజమందిరం) అధికారులలో ముఖ్యుడైన యాయిరు అనే వ్యక్తి ఆ సమూహంలో నుండి ముందుకు వచ్చి యేసు పాదాల మీద పడ్డాడు.




యేసు యాయిరుతో కూడ బయలుదేరాడు. అయితే దారిలో యాయిరు ఇంటిలో పనిచేసే ఒక దాసుడు ఎదురయ్యాడు.



# అపహాసించే గుంపు

మార్కు 5:38-43, మత్తయి 9:35-11;
14:1-12 యోహాను 6:1-10 ల ననుసరించి

యేసు మరియు ఆయన శిష్యులు యాయిరు ఇంటిః చేరుకొనేటప్పటికి, అతని కుమార్తె మరణించినందువల్ల ఏడుస్తున్న ఒక పెద్ద గుంపు అక్కడ ఉంది.




యేసు నిశ్శబ్ధంగా ఆ బిడ్డ తల్లిదండ్రులను ఆమె ఉన్న గదిలోకి తీసుకొని వెళ్ళాడు. ఆ బాలిక చేతిని పట్టుకొని "లే" అన్నాడు. వెంటనే ఆమెలేచి యేసువైపు సంభ్రమాశ్చర్యాలతో చూసింది.
ఆమెకు తినడానికేమైనా ఇవ్వండి కాని ఈ గదిలో ఏం జరిగిందో ఎవరికీ ఏమీ చెప్పకండి.


అయితే యాయీరు ఆ పట్టణంలో ఒక ప్రముఖ వ్యక్తి గనుక అతని కుమార్తెను గూర్చిన వార్త పట్టణమంతా త్వరగా వ్యాపించింది. యేసు గలిలయ గుండా ప్రయాణిస్తుండగా ఎందరినో స్వస్థపర్చాడు, బోధించాడు. గనుక ఆయన కీర్తి ఆప్రాంతమంతా వ్యాపించింది. వరినయ్యులదంతా కోపంగా గమనిస్తున్నారు. కాని వారికింకా ఆయనకు వ్యతిరేకంగా సాక్ష్యమేమి లభించలేదు. అది లేకుండా ఆయనను ఆసక్తిగా వెంబడిస్తున్న గుంపును ఆయనకు వ్యతిరేకంగా తిప్పలేరు.
అయితే యేసు మాత్రం తన మాటలు ఇంకా విననివారిని గూర్చి ఆలోచిస్తున్నాడు. తన శిష్యులను ప్రక్కకు పిలిచాడు...
ఈ ప్రజలు కాపరిలేని గొర్రెల వలె ఉన్నారు. మీరు ఇద్దరిద్దరిగా వెళ్ళి నావలె వారికి బోధించి, రోగులను స్వస్థపర్చండి. ఏం మాట్లాడాలా అని చింతించకండి. ఎందుకంటే దేవుని ఆత్మ మీ ద్వారా మాట్లాడుతాడు.


శిష్యులు గలిలయ అంతటా బోధించారు. వారు తిరిగి వచ్చినప్పుడు భవిష్యత్ కార్యక్రమాలను గూర్చి మాట్లాడుకోవడానికి యేసు వారిని ఒక ప్రశాంతమైన ప్రదేశానికి తీసుకొని వెళ్ళాలని సిద్ధపడ్డాడు. వారు బయలుదేరుతుండగా బాప్తీస్మమిచ్చు యోహాను శిష్యుడు ఒక విషాద వార్తను మోసుకొని వచ్చాడు.
రాజైన హేరోదు యోహాను తలను నరికేయించాడు.
హేరోదు దుష్టుడే కాని ఇది అతని పాపాలన్నింటిలో అతి ఘోరమైనది.


యోహాను కన్నా గొప్ప ప్రవక్త ఇంకెవరూ లేరు. అతడు తన జీవితమంతా దేవుని ఇష్టాన్ని (చిత్తాన్ని) నెరవేర్చడం కొరకే వెచ్చించాడు.


యేసు మరియు ఆయన శిష్యులు విచారంగా సరస్సును దాటి కొండ ప్రదేశానికి వెళ్ళారు. అక్కడ వారు ఎవరూ లేకుండా ప్రశాంతంగా గడపాలని అనుకొన్నారు. కాని గొప్ప జనసమూహం వారిని వెంబడించింది. వారికి బోధించి, రోగులను స్వస్థపర్చడానికి యేసు అక్కడ ఆగాడు. ఆరోజు మధ్యాహ్నం
ఫిలిప్పూ వీరందరి కొరకు మనం ఆహారం ఎక్కడ కొనగలం?
విరందరి కొరకా?!! ఎలా? ఇక్కడ స్త్రీలు పిల్లలు కాక పురుషులే సుమారుగా 5000 మంది ఉంటారు.


ఇక్కడ ఒక బాలుని దగ్గర అయిదు రొట్టెలు రెండు చేపలు ఉన్నాయి. కాని ఈ సమూహమంతటికీ అవి ఏ విధంగా ఉపయోగపడతాయి?
ప్రజలందరిని కూర్చుండబెట్టండి, ఆ ఆహారం నాకివ్వండి.

## ఇహలోక సింహాసనం కాదు

యోహాను 6:10-15; మత్తయి 14:23-30 నుండి












అయితే దేవుడు యేసును రక్షకునిగా పంపాడు. సైన్యాలను నడిపించి సింహాసనాలను జయించడానికి కాదు గాని మానవులందరినీ దేవుని రాజ్యంలోకి నడిపించడానికి పంపాడు. ప్రజలంతా ఆయనను రాజుగా ఉండమని ఒత్తిడి చేయబోతున్నారని గ్రహించిన యేసు వెంటనే తన శిష్యులను పిలిచాడు.









హఠాత్తుగా నీళ్ళమీద ఎవరో నడిచివస్తున్నట్టుగా వారికి కనిపించింది. వారు దయ్యమేమోనని భయపడ్డారు. ఇంతలో "నేనే భయపడకండి" అనే నిమ్మళమైన స్వరం వినబడింది.






# సముద్రం పై అద్భుతం

మత్తయి 14:30-36; యోహాను 6:22-71;
మార్కు 7:1-23; మత్తయి 16:13-26; 17:1, 2 లననుసరించి.




యేసు పేతురును కాపాడాడు. వారిద్దరు పడవ దగ్గరికి రాగానే గాలి నమ్మళించింది. సముద్రం ప్రశాంతంగా మారింది.
కేవలం దేవుని దగ్గరనుండి వచ్చినవారు మాత్రమే ఈ విధంగా చేయగలరు.
ఉదయమయ్యేటప్పటికి శిష్యులు పడవను తీరానికి చేర్చారు. అక్కడి ప్రజలు యేసును చూడగానే ఇండ్లలోని రోగులను, అవిటి వారిని ఆయన దగ్గరకు తేవడం మొదలు పెట్టారు. ఆయన ఎంతో ప్రేమగా, ఎంతో ఓపికగా వారినందరినీ స్వస్థపర్చాడు.
నేనాయన వేసుకున్న బట్టలను తాకితే చాలు బాగైపోతాను! నాకు తెలుసు!
అదే అదనుగా భావించిన పరిసయ్యులు ప్రజలలో ఆయనను బహిరంగంగా విమర్శించడం మొదలు పెట్టారు.
ఆ తర్వాత యేసు కపెర్నహూములోని సమాజ. మందిరానికి వెళ్ళాడు అక్కడ రెండు రోజుల ముందే ఆయన ఆహారం పంచిన జనసమూహం తిరిగి ఆయన తమకు ఆహారం ఇస్తాడని తలంచారు. కాని యేసు వారి ఆత్మీయ అవసరాలను గూర్చి బోధించినప్పుడు నిరాశతో వెళ్ళిపోయారు.
నీ శిష్యులు చేతులు కడుక్కోకుండా భోజనం చేస్తున్నారు. వారు నియమాలనతిక్రమించి తమ్మునుతాము అపవిత్రపర్చుకొనడానికి ఎందుకనుమతిస్తున్నావు?
మనిషి నోటిలోనికి వెళ్ళేదేదీ అతనిని అపవిత్రపర్చదు. కాని అతని నోటి నుండి వచ్చే చెడ్డమాటలు అతనినపవిత్రపరుస్తాయి.


ఆయన తన శిష్యులను సమర్థించడంతో ఖంగుతిన్న పరిసయ్యులు ఆయననెలాగైనా సంహరించాలన్న నిశ్చయాన్ని ఇంకా దృఢపర్చుకొన్నారు.
నీవు పరిసయ్యులకు కోపం తెప్పించావని తెలుసా?
దేవుని చిత్తాన్ని నెరవేర్చే విషయంలో పరిసయ్యులు గుడ్డివారై యుండి ప్రజలను కూడ వారి లాగానే గుడ్డివారిని చేయాలను కుంటున్నారు.
చాలా మంది ఆయనను ఇహలోకపు రాజుగానే చూస్తుండడం చేత యేసు గలిలయ వదిలి వెళ్ళాడు. ఆయన తన శిష్యులను కైసరయ ఇప్రాంతంలోని ఫిలిప్పికి తీసుకొని వెళ్ళి వారికక్కడ ఏకాంతంలో బోధించాడు. ఒకనాడు, తనను ప్రజలు ఎవరునుకొంటున్నారని ఆయన తన శిష్యుల నడిగాడు.
బాప్తిస్మమిచ్చు యోహాను అని ఏలియా అని...
కాని మీరైతే నన్నెవరనుకొంటున్నారు?
నీవు సజీవుడగు దేవుని కుమారుడవైన క్రీస్తువు.
నీవు ధన్యుడవు పేతురూ! పరలోకమందున్న తండ్రే నీకిది బయలుపర్చాడు.
ఇప్పుడు శిష్యులు ఆయనే మెస్సయ్యా అని అర్థం చేసుకొన్నారు గనుక, వారు యెరూషలేముకు వెళ్ళిన తర్వాత ఏం జరుగుతుందో యేసు వారికి చెప్పాడు.
పరిసయ్యులు మరియు శాస్త్రులు నేను మెస్సయ్యానని నమ్మడం లేదు. వారు నన్ను చంపుతారు. ...... కాని మూడురోజుల తర్వాత నేను తిరిగి లేస్తాను.


చంపడమా?! వీల్లేదు!
పేతురూ నా విషయంలో దేవుని చిత్తమేమిట నీవు అర్థం చేసుకోవడం లేదు. నేను నీకొక హెచ్చరిక చేస్తున్నాను. మీరు నన్ను వెంబడించాలనుకొంటే నేను శ్రమ పడినట్టుగా మీరు కూడ శ్రమ పడడానికి సిద్ధపడాలి.


యేసు వారికి ఎంత చెప్పినా, ఆయన మరణిస్తాడని మాత్రం శిష్యులు నమ్మలేకపోయారు. ఆయన ఎందరినో కాపాడాడు ఎందరికో సాయం చేశాడు గనుక తన్నుతాను కాపాడుకొంటాడని అనుకొన్నారు. కొన్ని రోజుల తర్వాత యేసు పేతురు, యోహాను మరియు యాకోబులను పిలిచాడు.
నాతోపాటు కొండమీదికి రండి.
ఎందుకో! ఆశ్చర్యంగా ఉంది


చౌలా దూరం కొండ శిఖరం మీదకు నడిచిన థర్వాత యేసు ప్రార్థించడానికి ప్రక్కకు వెళ్ళాడు. శిష్యులు విశ్రాంతిగా కూర్చున్నారు కాని కాసేపట్లో నిద్రపోయారు. వారు మేలుకొనేటప్పటికి ఒక వినూత్నమైన, మహిమాన్వితమైన, అద్భుత విషయాన్ని చూశారు.

# ఒక బాలుడు - మరియు అతని తండ్రి విశ్వాసం

మత్తయి 17:3-13; మార్కు 9:33, లూకా 9:37-45 లననుసరించి.







శిష్యులు భయంతో నేలను కరచుకొని ఉండిపోయారు. కాని యేసు వంగి వారిని ముట్టాడు.
భయపడకండి.
ఆ మరుసటి రోజు ఉదయం వారు కొండదిగి వస్తుండగా, తాను పునరుత్థానుడై తిరిగి లేచేంత వరకు తన రూపాంతరాన్ని గూర్చిన విషయం ఎవరికీ చెప్పవద్దని యేసు తన శిష్యులను ఆదేశించాడు. అంతకు కొన్ని నిముషాల ముందే జరిగింది చూసిన శిష్యులకు యేసు మరణిస్తాడంటే నమ్మకం కలుగలేదు. అందువల్ల మరణించి తిరిగి లేవడం గూర్చి ఆయన మాట్లాడుతుంటే వారికి విచిత్రంగా అనిపించింది.
వారు కొండ దిగువ భాగానికి వచ్చేటప్పటికి అక్కడ మిగిలిన శిష్యుల చుట్టూ గొప్ప జనసమూహం గుమికూడి ఉండటం చూశారు.
యేసు కనిపించగానే ప్రజలంతా ఆయన చుట్టు చేరారు.
నా కుమారుడు అప్పుడప్పుడు అకస్మాత్తుగా కేకలువేస్తూ నురుగు కారుస్తూ అగ్నిలో పడుతుంటాడు. నేనతన్ని నీ శిష్యుల వద్దకు తెచ్చాను కాని వారు స్వస్థపర్చలేకపోయారు.
నీ కుమారున్ని నా దగ్గరకు తీసుకొని రా.
తండ్రి వెంటనే ఆపని చేశాడు. కాని ఆ బాలున్ని దయ్యం పట్టడంతో వాడు విలవిలలాడుతూ యేసు పాదాలవద్ద కుప్పకూలి పోయాడు.
నీవు మాకు సహాయపడగలిగితే దయచేసి సాయం చేయి!
విశ్వసించే వానికి సమస్తం సాధ్యమే.
నేను నమ్ముతున్నాను. నా విశ్వాసం ఇంకా వృద్ధి కావడానిక నాకు సహాయం చేయి.
ఓ అపవిత్రాత్మా ఈ బాలుని వదిలిరా!







వారు మాత్రమే ఉన్నప్పుడు శిష్యులు యేసు దగ్గరచేరి




ఆ తర్వాత కపెర్నహూముకు వెళ్తూ దారిలో శిష్యులు తమలో తాము మాట్లాడుకొంటున్నారు. యేసు ఎటువంటి రాజ్యం స్థాపించబోతున్నాడో చర్చిస్తూ ఆ రాజ్యంలో తమలో ఎవరు గొప్పస్థానలో ఉండాలనే విషయమై తగవులాడడం మొదలుపెట్టారు.



# డెబ్బైఏడుల వరకు

మత్తయి 18:1-14; 21, 22;
యోహాను 7:11-52; 8:21 -59 లనుండి

కపెర్నహూముకు వెళ్తున్నపుడు దారిలో, యేసు స్థాపించబోయే రాజ్యంలో తమలో ఎవరు ఉన్నతస్థానాన్ని పొందుతారో ఎవరు ప్రముఖులుగా ఉంటారోనని శిష్యులు పోట్లాడుకున్నారు. వారు పట్టణం చేరుకున్నప్పుడు ఎందుకు పోట్లాడుకున్నారని యేసు అడిగినప్పుడు వారు చెప్పడానికి సిగ్గుపడ్డారు. యేసు ఒక చిన్న బిడ్డను దగ్గరికి పిలిచాడు.




మీలో ఎవరికైనా ఎవరితోనైనా మనస్పర్థ ఉన్నట్టయితే వెంటనే వారితో మాట్లాడి అది పరిష్కరించుకోవాలి. ఒకవేళ వారు మీ మాట విన్నట్టయితే మీ స్నేహితున్ని తిరిగి గెలుచుకున్న వారవుతారు.
నా యెడల అన్యాయంగా ప్రవర్తించిన వారిని నేను ఎన్నిసార్లు క్షమించాలి? ఏడుసార్లా?
లేదు పేతురూ డెబ్బైఏడులమార్లు! లేదా దేవుడునిన్ను ఎంతవరకు క్షమించాలని అనుకొంటున్నావో అంతవరకు.
కపెర్నహూముకు దక్షిణాన ఉన్న యూదయలో బోధించడానికి యేసు వెళ్ళాడు. యూదుల మహాసర్వదిన సమయానికి ఆయన యెరూషలేముకు వెళ్ళాడు. అక్కడ ఆయన బోధిస్తుండగా ప్రజలంతా ఆశ్చర్యపడ్డారు.
యేసు మెస్సయ్యానా!
ఏ మనిషీ ఎన్నడూ చేయని పనులను ఆయన చేయడం నేను చూశాను.


ప్రధాన యాజకులు మరియు పరిసయ్యులు ప్రజలేమనుకుంటున్నారో విన్నప్పుడు యేసుకు వ్యతిరేకంగా బలాలను సేకరించడం మొదలు పెట్టారు.
మన మితన్ని సంహరించనట్టయితే ప్రజలు ఆయనను మెస్సయ్యాగా స్వీకరిస్తారు.
నేనతన్ని ఆపుతాను దేవాలయపు కాపలా భటులను పిలవండి.
యేసును బంధించండి. అయితే దానివల్ల మనకు ఎక్కువ సమస్య ఉత్పన్నము కాని సమయంలో అది చేయండి.
పండుగలో చివరి దినాన అధికారులు పరిసయ్యుల దగ్గరికి శాస్త్రుల దగ్గరికి తిరిగి వచ్చారు.
యేసు ఎక్కడ?
ఆయన మాట్లాడినట్టుగా ఎవరూ ఎప్పుడూ మాట్లాడగా మేము వినలేదు. మేమాయనను బంధించలేకపోయాము.
శాస్త్రులు మరియు పరిసయ్యులు మరింతగా కోపోద్రేకులయ్యారు. కాని పండుగ నిమిత్తం వచ్చిన ప్రజలతో పట్టణం క్రిక్కిరిసి ఉండగా ఆ విషయమై అంతకన్నా ఎక్కువగా ఒత్తిడి తేలేక పోయారు. కాని మరుసటి రోజు....
యేసు బోధించడానికి తిరిగి దేవాలయానికి వచ్చాడు. తన ప్రసంగంలో శాస్త్రుల, పరిసయ్యుల పాపాలను ఎత్తి చూపడమే కాక వారి పితామహుడైన అబ్రహాముకన్నా ముందునుండే తాను దేవునితో ఉన్నానన్న సత్యాన్ని ప్రకటించాడు.
దేవునితో అంత సన్నిహిత సంబంధం కలిగి ఉన్నానని చెప్పడానికతని కెంత ధైర్యం?!
అతన్ని రాళ్ళతో కొట్టండి! రాళ్ళతో కొట్టండి.

# యెరూషలేం భిక్షకుడు దేవుని కుమారుని కలుసుకొనుట

యోహాను 9:1-10; 21 లూకా 10:25 ననుసరించి







గుడ్డివానిగా ఉన్న ఆ వ్యక్తిని నేనే. యేసు నాకు చూపునిచ్చాడు.
ఆ వ్యక్తి సబ్బాతు దినాన స్వస్థపర్చబడినందుకు అతని పొరుగువారు ఆందోళన చెందారు. వారతన్ని పరిసయ్యుల వద్దకు తీసుకెళ్ళారు. సబ్బాతు దినాన ఏం చేయవచ్చో, ఏం చేయరాదో వివరించగలవారు వారే గనుక.
మీరు చెపుతున్న ఈ యేసు ఒక పాపి సబ్బాతు నియమాలను అతడాచరించడు.
అతడు పాపియో కాదో నాకు తెలియదు. కాని ఒకటి మాత్రం తెలుసు. నేను గ్రుడ్డివానిగా ఉండేవాడిని. ఇప్పుడు చూస్తున్నాను
ఆ మనిషిని యేసుకు వ్యతిరేకంగా తిప్పాలని పరిసయ్యులు ప్రయత్నించారు. కాని విఫలమయ్యారు. కాబట్టి వారతన్ని సమాజమందిరం వెలుపలికి నెట్టేసారు. ఏం జరిగిందో తెలుసుకున్న యేసు అతని కొరకు వెదికాడు. ఆయన అతన్ని కనుగొనగానే పరిసయ్యులు వారిద్దరిని చుట్టుముట్టారు.
నీవు దేవుని కుమారుని యందు విశ్వసముంచుతున్నావా?
నేనాయనను విశ్వసించాలంటే అసలాయన ఎవరు?
నీతో మాట్లాడుతున్న నేనే ఆయనను
ప్రభువా నేను నమ్ముతున్నాను.







యేసు ఒక పట్టణాన్ని సమీపిస్తున్నప్పుడు జనసమూహంలో ఉన్న ఒక న్యాయవాది ఆయనను పరీక్షించే అవకాశం కొరకు ఎదురుచూస్తున్నాడు.



# యెరికో పట్టణానికి వెళ్తున్న నలుగురు ప్రయాణీకులు

జి.









దానికి జవాబుగా యేసు ఒక కథ చెప్పాడు. అదివిన్న న్యాయవాది తన ప్రశ్నకు తానే జవాబు రాబట్టుకొన్నాడు.




ఆ దారిన ఒక యాజకుడొచ్చాడు. గాయపడిన వ్యక్తినతడు చూశాడు గాని వేగంగా దాటి వెళ్ళాడు.








ఆ మంచి సమరయుని కథను ముగించిన తర్వాత, దోచుకోబడిన వ్యక్తికి ఆ ముగ్గురిలో ఎవరు పొరుగు వారని యేసు అడిగాడు.




యేసు నేర్పుతో తన ప్రశ్నకు జవాబిచ్చిన విధానానికి ఆశ్చర్యపోయిన న్యాయవాది అక్కడనుండి వెళ్ళిపోయాడు.




యేసు తన బోధనా పరిచర్యను కొనసాగిస్తున్నాడు. బేతనియలో తన స్నేహితులైన మరియ, మార్త, లాజరసులను దర్శించడానికి ఆగాడు.
యేసు మాటలను వినడానికి మరియ అన్ని పనులు వదిలిపెట్టి వచ్చింది.



# ప్రభువు ప్రార్థన

లూకా 10:40-11:2; మత్తయి 6:9-13;
యోహాను 10-22-40 లూకా 15:1-19 లననుసరించి







తన ప్రయాణాలలో యేసు తరచుగా ప్రార్థించడానికి ఆగేవాడు. ప్రార్థన యొక్క శక్తిని ఆయన శిష్యులు యేసులో చూశారు. ఒకనాడొక శిష్యుడు దానిని గూర్చి ఆయనతో మాట్లడాడు.
మాకు ప్రార్థించడం నేర్పు!


యేసు ఈ విధంగా జవాబిచ్చాడు. మీరు ప్రార్థించేటప్పుడు ఈ విధంగా ప్రార్థించండి.
పరలోకమందున్న మా తండ్రీ, నీ నామం పరిశుద్ధపర్చబడును గాక నీ రాజ్యం వచ్చునుగాక నీ చిత్తం పరలోకమందు నెరవేరుచున్నట్లు భూమియందును నెరవేరును గాక. మా అనుదినాహారం నేడు మాకు దయచేయుము. మా ఋణస్తులను మేము క్షమించిన ప్రకారం మా ఋణములు క్షమించుము. మమ్మును శోధనలోకి తేక కీడు నుండి తప్పించుము ఎందుకంటే రాజ్యము, బలం, మహిమ నిరంతరం నీవై యున్నవి. ఆమెన్.
కొన్ని క్షణాలు ఎవరూ మాట్లాడలేదు. ఆ తర్వాత శిష్యులు నెమ్మదిగా భవిష్యత్తులో తాము చేయబోయే ప్రార్థనలకు మాదిరిగా నిలిచిన ఆ సరళమైన ప్రార్థనకు 'ఆమెన్' అన్నారు. ఆ తర్వాత యేసు మరియు ఆయన శిష్యులు బోధిస్తూ, స్వస్థపరుస్తూ యూదయ అంతట పర్యటించారు. పండుగ సమయానికి యేసు యెరూషలేం చేరుకొనేటప్పటికి పట్టణమంతా ప్రజలతో నిండి ఉంది. అందరూ ఆయన గురించే మాట్లాడుకొంటూ ఆయన చేస్తున్న పనులకు ఆశ్చర్యపడుతూ ఉన్నారు.







యేసు అటు తిరిగి నిశ్శబ్దంగా అక్కడినుండి వెళ్ళిపోయాడు. ఆశ్చర్యమేమిటంటే ఎవరూ ఆయనను ఆపడానికి ప్రయత్నించలేదు.

యేసు యెరూషలేము వదిలి పెరయా ప్రాంతానికి వెళ్ళాడు. అక్కడ ఆయన బోధించడం కొనసాగిస్తూ రోగులను స్వస్థపర్చాడు. ఆయన పాపులతో కలిసి ఉంటున్నాడని పరిసయ్యులు తిరిగి విమర్శించారు. యేసు వారికొక కథ చెప్పాడు.






# తప్పిపోయిన కుమారుడు తిరిగి వచ్చుట

(లూకా 15:20-32; యోహాను 11:1-8 ల నుండి)

యేసు పాపులతో కలిసిమెలిసి ఉంటున్నాడని పరిసయ్యులు విమర్శించినందున, ఇల్లు వదిలి వెళ్ళిన ఒక యౌవనస్థుని కథను ఆయన వారికి చెప్పాడు. అతడు తన డబ్బంతా ఎంత తెలివి తక్కువగా ఖర్చుచేశాడంటే బ్రతుకు తెరువు కొరకు పందులుకాసే స్థితికి దిగజారవల్సివచ్చింది. తన దీనావస్థలో ఇంటికి తిరిగి వెళ్ళాలని నిర్ణయించుకొన్నాడు. అయితే కుమారునిగా కాదు గాని అతని పనివాళ్ళలో ఒకనిగా ఉండనిమ్మని వేడుకోవాలనుకున్నాడు. అతడు ఇంటి దగ్గరికి వచ్చినప్పుడు తండ్రి పరుగెత్తుకొని ఎదురొచ్చాడు.




నా కుమారునికి విలువైన వస్త్రాలు తెండి. తప్పిపోయి దొరికిన నా కుమారుని కొరకు విందు ఏర్పాటు చేయండి.
ఆ నాటి పని పూర్తయిన తర్వాత అతడు ఇంటి ముఖం పట్టాడు. కాని అతడు ఇంటి దగ్గరికి వచ్చేటప్పటికి సంగీత ధ్వనులు వినిపించాయి.
ఒక వేళ మా తమ్ముడు ఇంటి వద్దనే ఉండిఉంటే నేనింత కష్టపడవల్సి వచ్చేదికాదు.
ఆ నాటి పని పూర్తయిన తర్వాత అతడు ఇంటి ముఖం పట్టాడు. కాని అతడు ఇంటి దగ్గరికి వచ్చేటప్పటికి సంగీత ధ్వనులు వినిపించాయి.
ఏం జరుగుతుంది?
మి తమ్ముడు తిరిగి వచ్చాడు. మీ నాన్న అతని కొరకు విందు చేయిస్తున్నాడు.
కోపంతో పెద్ద కుమారుడు లోపలికి వెళ్ళడానికి ఇష్టపడలేదు. తండ్రి బయటకు వచ్చాడు.
నేను నీతో పాటు ఇంట్లో ఉండి నీకు సహాయం చేసినా నీవు ఒక్కనాడైనా నా కొరకు విందు ఇవ్వలేదు.
నాకున్నదంతా నీదే కుమారుడా. ని తమ్ముడు తిరిగి వచ్చినందుకు మనం సంతోషించాలి. అతడు చనిపోయి తిరిగి బ్రతికాడు.


ేసు కథ చెప్పడం ముగించగానే జలంతా ఆశ్చర్యంతో ఒకరిముఖాలు కరు చూసుకొన్నారు.
అంటే దేవుడు ఆ కథలోని తండ్రివంటివాడని ఇతని ఉద్దేశమా?
అవును! నాకూ అదే అనిపిస్తుంది దేవుడు తనవద్దకు తిరిగి వచ్చినట్లుయితే పాపులమైన మనలనుకూడ క్షమిస్తాడనుకుంటా.
ప్రజల స్పందనను చూసిన పరిసయ్యులు కోపంతో అక్కడనుండి వెళ్ళిపోయారు. యేసు బోధించడం కొనసాగిస్తూనే ఉన్నాడు. ఇంతలో ఎవరో వచ్చి మధ్యలో ఆపారు.....
మరియ, మార్తలు తమ తమ్ముడైన లాజరు అనారోగ్యంగా ఉన్నాడని నీకు చెప్పవల్సిందిగా నన్ను పంపారు. నీవు బేతనియకు రావల్సిందిగా వారు కోరుతున్నారు.
బేతనియకా?! అది ఆయన శత్రువులున్న యెరూషలేముకు చాలా దగ్గర! వారాయనను చంపేస్తారు.

## సమాధినుండి పిలువబడి

యోహాను 11:38-54; లూకా 18:15-23; 19:1-3

యేసు మరియు ఆయన శిష్యులు బేతనియకు చేరుకొనేటప్పటికి మరియ, మార్తల సహోదరుడైన లాజరు చనిపోయి అప్పటికే నాలుగు దినాలయ్యింది. యేసు సమాధికి అడ్డంగా ఉంచిన రాయిని తొలగించమని చెప్పాడు. ఆ తర్వాత దేవునికి ప్రార్థన చేసి బలమైన స్వరంతో లాజరును పిలిచాడు.



అక్కడున్న ప్రజలందరు విభ్రాంతితో చూస్తుండగా
లాజరు బయటకు వచ్చాడు.




మనిషి చనిపోయి బ్రతకడమా! తాము చూసిన ఆ అద్భుతాన్ని ప్రజలు నమ్మలేకపోతున్నారు. చాలా మంది యేసు వైపు తిరిగి "యేసయ్యా దేవుని కుమారుడా" అని అరిచారు. మిగిలిన వారు యేసు చేసిన కార్యం గూర్చి పరిసయ్యులకు చెప్పడానికి యెరూషలేముకు వెళ్ళారు.






మీకు అర్థం కావడం లేదా? దేశమంతటినీ ప్రమాదంలోకి నెట్టే బదులు యేసును చంపడం తేలిక.
కయప చాలా నిక్కచ్చి అయిన మనిషి. యేసును చంపడానికి అతనికొక కారణం దొరికింది. దానికి మార్గాన్ని కూడ అతడే కనుగొంటాడు.
తనకు వ్యతిరేకంగా జరుగుతున్న కుట్రను గూర్చి యేసుకు తెలిసినప్పుడు ఆయన ఒక ప్రశాంతమైన ప్రదేశానికి వెళ్ళి తన శత్రువులను ఎదుర్కోవల్సిన సమయం వచ్చేవరకు అక్కడ వేచి ఉన్నాడు. పస్కాపండుగ సమయం వచ్చినప్పుడు పాలస్తీనా అంతట నుండి ప్రజలు యెరూషలేముకు ప్రయాణమయ్యారు. యేసు కూడ వారితో కలిశాడు.
దారిలో ప్రజలంతా యేసును చూడాలని ఆయన బోధవినాలనీ ప్రాధేయపడ్డారు.
యేసు చాలా పనితో తీరిక లేకుండా ఉన్నాడు. మీ పిల్లలను తీసుకొని వెళ్ళండి.
కాని యేసు నా కుమారున్ని ఆశీర్వదించాలని నా కోరిక.
చిన్న పిల్లలను నా దగ్గరికి రానివ్వండి. వారి వంటి ప్రేమ, నమ్మకం కలిగిన వారే దేవుని రాజ్యంలో ప్రవేశిస్తారు


దారిలో ఒక యౌవనస్థుడు యేసును ఆపాడు.
బోధకుడా నిత్యజీవానికి వారసుడనుకావడానికి నేనేం చేయాలి.
దేవుని ఆజ్ఞలకు లోబడు
నేను బాల్యం నుండె ఆయన ఆజ్ఞలన్నింటిని అనుసరిస్తున్నాను.
నీవొక్కటి చేయాల్సి ఉంది. నీకున్న ఆస్తినంతా అమ్మి వచ్చిన ధనాన్ని పేదలకివ్వు. నీవు నన్ను వెంబడించు.
కాని ఆ యౌవనస్తునికి తన ఆస్తిపాస్తులపట్ల ఆపేక్ష ఎక్కువ, నెమ్మదిగా అతడు వెనుదిరిగి వెళ్ళిపోయాడు.
ప్రయాణీకులింకా యెరూషలేము వైపు ప్రయాణిస్తూనే ఉన్నారు. వారు యెరికో చేరుకొనేటప్పటికి సంతోషంగా ఉత్సాహంగా ఉన్న ప్రజాసమూహం ఆయనను చుట్టు ముట్టింది.
దయచేసి నన్ను చూడనివ్వండి.
ఓ క్యూరుడైన ఈ పొట్టి జక్కయ్య అనే పన్ను వసూలు దారు యేసును చూడాలనుకొంటున్నాడు.
నేను యేసును చూడాలి. తప్పక చూస్తాను కూడ

# చెట్టుమీది మనిషి

లూకా 194:10; యోహాను 12:1-8, లూకా 19:29-35

జక్కయ్య అనే పన్ను వసూలు చేసే అధికారి ఎంతో
ధనవంతుడు కాని ఎంత పొట్టివాడంటే అందరి
తలల మీద నుండి యేసును చూడలేక పోయాడు.
దానితో వెఱ్ఱిగా గుంపుకన్నా ముందు పరుగెత్తి ఒక
చెట్టునెక్కి యేసు రాకకొరకు
ఎదురుచూస్తున్నాడు. యేసు
అక్కడికి రాగానే అతన్ని చూచి, ఆగి....






జక్కయ్యకు కూడ ఆశ్చర్యమే కలిగింది కాని యేసు సముఖం.తాను అంతవరకు చేసిన తప్పులన్నింటిని బట్టి సిగ్గుపడేలా చేస్తుందని కాసేపట్లో తెలుసుకున్నాడు. అతడు వాటన్నింటి విషయంలో క్షమాపణ పొంది తిరిగి క్రొత్త జీవితం ప్రారంభించాలనుకున్నాడు.




యెరికో నుండి జనసమూహాలు పస్కా పండగ కొరకై యోరూషలేముకు సాగి వెళ్ళాయి. పండగ ఇంకా ఆరురోజులుండడం వల్ల యేసు తన మిత్రులైన మరియ, మార్త, లాజరులను కలవడానికి బేతనియలో ఆగాడు. కుష్ఠురోగియైన సీమోను ఇంట్లో భోజనానికి కూర్చున్నప్పుడు మరియ చాలా విలువైన అత్తరు తెచ్చి యేసు పాదాల చెంత మోకరిల్లి ఆయన పాదాలను ఆ అత్తరుతో అభిషేకించి తన తల వెంట్రుకలతో ఆయన పాదాలు తుడిచింది.

యేసు శిష్యులలో డబ్బు విషయాలు చూసుకొనే కోశాధికారియైన ఇస్కరియోతు యూదాకు ఆపని డబ్బును దండగ చేయడం లాగా తోచింది.






ఆ గద్దింపుతో కోపోద్రేకుడైన యూదా మనసులో ఒక అసహ్యమైన ఆలోచన వచ్చింది.










యేసు పేరు వినగానే ఆ వ్యక్తి సంతోషంగా గాడిదనిచ్చాడు.



# విజయోత్సవ ప్రవేశం

లూకా 19:36-38; మత్తయి 21:10-17 ల నుండి



అది, వారంలో మొదటిరోజు, యూదుల పస్కా పండుగను జరుపుకోవడానికి వెళ్తున్నవారితో యెరూషలేముకు వెళ్ళేదారి క్రిక్కిరిసిపోయింది. యేసు కోరిక మేరకు ఆయన శిష్యులు భారాన్ని మోసే అల్ప జంతువైన గాడిదను తెచ్చారు. ఆయన దానినెక్కి యాత్రికుల సమూహంతో కలిశాడు. వారాయనకు దారినిచ్చారు. ఖర్జూర మట్టలనూపుతూ తమ బట్టలను ఆయనకు దారి పొడుగునా పరిచారు. వారాయనను వెంబడిస్తుండగా ఆయన విజయోత్సాహంతో నగరంలోకి ప్రవేశించాడు. వారు ఆయనకు చేసే జయధ్వనులతో అక్కడి వాతావరణం నిండిపోయింది. వారు, "హోసన్నా! అనీ ప్రభువుపేరట వచ్చే రాజు స్తుతించబడును గాక" అని కేకలు వేశారు.


యెరూషలేం పట్టణపు సుదీర్ఘమైన చరిత్రలో అటువంటి ఊరేగింపు లెన్నిటినో వారు చూశారు. గుఱ్ఱాలపై వచ్చే రాజులు, ఆయుధదారులు... కాని ఇటువంటి రాజును వారెన్నడూ చూడలేదు.
ఈయనెవరు?
నజరేతు ప్రవక్తయైన యేసు.



అయితే యేసు వస్తున్నాడన్న వార్త అప్పటికే పట్టణమంతా వ్యాపించింది. ఆయన దేవాలయానికి వచ్చినప్పుడు అక్కడ తనకొరకెదురుచూస్తున్న కుంటిగుడ్డి వారిని రోగులను చూశాడు.
లే కుమారుడా లేచి నడువు.
దావీదు కుమారునికి హోసన్నా!

చిన్న పిల్లలు స్తుతించడం పరిసయ్యులకు యాజకులకు కోపం తెప్పించింది.












యేసు బోధించడం ప్రారంభించగానే ప్రజలు దేవాలయ ప్రాంగణంలో గుమిగూడారు కాని మూసి ఉన్న ద్వారాల వెనుక శాస్త్రులు పరిసయ్యులు తను కుట్రకు ప్రణాళిక సిద్ధం చేసుకొంటున్నారు. మంగళ వారానికల్లా వారు సిద్ధంగా ఉన్నారు.



# గొప్ప ఆజ్ఞ

లూకా 20:23-26 మార్కు 12:28-34, 38-44, 13,
మత్తయి 26:14-16 ల నుండి

యేసు దేవాలయ ప్రాంగణంలో బోధిస్తున్నాడు. ఆయనను చిక్కులలో పడేయాలని తలంచిన పరిసయ్యులు కైసరుకు పన్ను చెల్లించుట న్యాయమా కాదా అని అడిగారు. అది తనను ఇరుకున పెట్టేందుకు అడిగిన ప్రశ్న అని యేసుకు తెలుసు. తాను అవునంటే ప్రజలు తనకు వ్యతిరేకంగా లేస్తారు. కాదంటే రోమీయులు బంధిస్తారు. ఒక నాణాన్ని తనకు చూపమని ఆయన అడిగాడు.






తిరిగి తామే ఓడిపోయినందుకు పరిసయ్యులకు కోపమొచ్చింది. అయితే తాము అడిగిన క్లిష్టమైన ప్రశ్నకు ఆయన జవాబిచ్చిన తీరుకు మాత్రం అబ్బురపడ్డారు. అదేరోజు మరికొంత సమయం గడిచిన తర్వాత వారిలో ఒకరు ఇంకొక క్లిష్టమైన ప్రశ్ననడిగారు.







కేవలం ఇతరులకు కనిపించడం కొరకు మంచి
పనులు చేసే వారి విషయమై ఆయన జనులను
హెచ్చరించారు. ఆయన మాట్లాడడం ఆపినప్పుడు
ఒక ధనవంతుడు గర్వంగా పెద్ద మొత్తంలో డబ్బును
కానుకల పెట్టెలో వేయడం చూశాడు.
అతని వెనక ఒక పేద విధవరాలు ఎంతో వినయంగా
రెండు చిన్న నాణాలు దానిలో వేసింది.
ఈ పేద విధవరాలు అందరికన్నా ఎక్కువగా ఇచ్చింది. ఎందుకంటే ఆమె తనకున్నదంతా దేవునికే ఇచ్చింది.
ఆ మాటలు చెప్పి ఆయన
దేవాలయం నుండి వెళ్ళాడు.
అదే ఆయన చివరిసారి వెళ్ళడం.
యెరూషలేము పట్టణం బయట
నిశ్శబ్దంగా ఉన్న ఒలీవల కొండల
మీద ఆయన శిష్యులు భవిష్యత్తును
గూర్చి యేసు నడిగారు. తన సువార్త
విశ్వమంతటా చాటించబడుతుందనీ ఈ
లోకానికి తీర్పు తీర్చడానికి తాను తిరిగి
వస్తాననీ ఆయన చెప్పాడు.


యేసు మరియు ఆయన శిష్యులు బెతనియకు తిరిగి వచ్చారు ఆరోజురాత్రి ఇస్కరియోతుయూదా యెరూషలేముకు వెళ్ళాడు. మరియ అత్తరుతో యేసు పాదాలను అభిషేకించినప్పుడు అతని మనసులో కలిగిన ఆలోచనను కార్యరూపంలో పెట్టాలని అతని ఉద్దేశం.
నేను ప్రధాన యాజకున్ని కలవాలి.
ఇస్కరియోతు యూదా అనే పేరు గల వ్యక్తి మిమ్మల్ని చూడాలని అంటున్నాడు. అత్యవసరమైన పనట.
ఇస్కరియోతు యూదానా? ఎందుకు? అతడు యేసు శిష్యులలో ఒకడు గదా, వెంటనే లోనికి పంపించు.
మీరు యేసును వదిలించుకోవాలని ఎంత గాఢంగా కోరుకుంటున్నారో నాకు తెలుసు. అయన యందు విశ్వాసముంచిన జనసమూహాలకు దూరంగా ఉన్నప్పుడు ఆయనను పట్టిస్తే నాకేమిస్తారు?
ముప్పై వెండి నాణాలు

# రహస్యంగా - ఒకమేడగదిలో

లూకా 22:7-13, యోహాను 13:1-20; 27-30, మత్తయి 26:21-25

మంగళవారం రాత్రివేళ యూదా యేసుకు ద్రోహం చేయడానికి ప్రధాన యాజకులతో మంతనాలు జరిపాడు. ఒప్పందం కుదిరిన తర్వాత అతడు బేతనియకు తిరిగి వచ్చి బుధవారం యేసుతోనూ మిగిలిన శిష్యులతోనూ గడిపాడు. తాను చేసింది యేసుకు తెలుసునని ఏ మాత్రం అనుమానించలేదు. గురువారం రోజు యేసు పేతురు యోహానులను ప్రక్కకు పిలిచి










ఆ వ్యక్తి వారిని వెంటబెట్టుకొని మెట్లెక్కి పైకి తీసుకొనివెళ్ళి మేడమీద ఒక ద్ద గదిని చూపించాడు.
యేసు నా ఇంట్లో పస్కా పండుగ జరుపుకోవడం నా ఆధిక్యతగా భావిస్తున్నాను.
పేతురు యోహానులు విందు ఏర్పాట్లు చేశారు. ఆరోజు రాత్రి యేసు మరియు ఆయన పన్నెండు మంది శిష్యులు ఆ మేడమీది గదిలో కూడుకొన్నారు.
వారంతా కూర్చున్న తర్వాత యేసు ఒక పనివానిలాగ మోకాళ్ళమీద ఉండి తన శిష్యుల పాదాలు కడగనారంభించాడు.
ఒద్దు ప్రభువా నీవు నాకు సేవచేయవలసినంత మంచి వాన్ని కాదు నేను!
పేతురూ నన్ను నీసేవ చేయనివ్వకపోతే నా రాజ్యంలో నీకు స్థానం లేదు.

యేసు శిష్యులందరి పాదాలు కడిగిన తర్వాత తిరిగి బల్లవద్ద కూర్చున్నాడు.




కొన్ని నిముషాల తర్వాత యేసు వారిని కలవరపర్చే మాటలు చెప్పాడు




వెంటనే ఆ వంచకుడు బల్ల దగ్గరనుండి లేచి త్వరత్వరగా వెళ్ళిపోయాడు. అయితే అతడెందుకలా వెళ్ళాడో ఇతర శిష్యులకు అర్థం కాలేదు.




తనతో పాటు పాత్రలో చేయి ముంచిన వాడేనని యేసు జవాబిచ్చాడు. యూదా ముందుకు వంగాడు.



# ప్రభువు రాత్రి భోజనం

లూకా 22:17-20; యోహాను 13:33-38, 14; మత్తయి 26:30,36-56 ల నుండి.

కుట్ర పన్నుతున్న యూదా వెళ్ళిపోయిన తర్వాత యేసు ఒక రొట్టెను తీసుకొని దేవునికి కృతజ్ఞతలు చెల్లించి, విరిచి తన శిష్యుల కిచ్చాడు. "ఇది నా శరీరం" అని చెప్పాడు.

వారు రొట్టెతిన్న తర్వాత ఒక పాత్ర నిచ్చాడు.




ఈ విధంగా యేసు దేవునికీ మానవులకూ మధ్య నూతన నిబంధన చేశాడు. ఎవరైతే యేసు నామంలో రొట్టెను ద్రాక్షారసాన్ని తీసుకొంటారో వారిని దేవుడు తన కుమారుని ద్వారా పాప దాస్యం నుండి విమోచించాడనే విషయం వారికి జ్ఞాపకం చేయబడుతుంది.




యేసు తమను వదిలి వెళ్తాడన్న ఆలోచనతో శిష్యులు భయపడి పోయారు.







వారు నిశ్శబ్దంగా మేడగదిని వదిలి వెన్నెల కాంతిలో వీధులగుండా నడుస్తున్నారు. తూర్పు గుమ్మం నుండి వెళ్ళి ఒక లోయను దాటి ఒలీవల కొండ మీదున్న గెత్సెమనే తోటకు వెళ్ళారు.
తోట ద్వారం వద్ద యేసు తన శిష్యులలో ఎనిమిది మందిని అక్కడే ఉండమని తనకు అత్యంత సన్నిహితులైన పేతురు, యాకోబు, యోహానులను వెంటబెట్టుకొని ఇంకా ముందుకు వెళ్ళాడు.
ఇది నాకు విషాదకరమైన రాత్రి. ఇక్కడే ఉండి కనిపెట్టండి. నేను ఏకాంతంగా వెళ్ళి ప్రార్థిస్తాను.
ఓ తండ్రీ నీ కిష్టమైతే ఈ వేదనను నాకు దూరం చేయి కాని నా ఇష్టం కాదు! నీ చిత్తమే సిద్ధించనీ.
యేసు తన శిష్యుల దగ్గరికి తిరిగి వచ్చేటప్పటికి వారు నిద్రపోతున్నారు. రెండు సార్లు ఆయన వెళ్ళి ఏకాంతంగా ప్రార్థించాడు. ప్రతిసారి ఆయన తిరిగి వచ్చేటప్పటికి వారు నిద్రపోతూనే ఉన్నారు. మూడవసారి ఆయన వారిని నిద్రలేపిన తర్వాత
లెగండి నన్ను మోసంతో అప్పగించబోయే వాడు చాలా దగ్గరలో ఉన్నాడు.

యేసు ఇంకా మాట్లాడుతూ ఉండగానే ఇస్కరియోతు యూదా ఒక పెద్ద గుంపును వెంటబెట్టుకొని తోటలోకి ప్రవేశించాడు. తన ఒప్పందం ప్రకారం యేసును ముద్దు పెట్టుకోవడం ద్వారా ఆయనను వారు గుర్తుపట్టేలా చేశాడు.




సైనికులు యేసును పట్టుకోవడానికి వస్తుంటే పేతురు తన కత్తి దూసి ఒక పనివాని చెవిని తెగనరికాడు.






# తీర్పు తీర్చబడి - తృణీకరించబడి

మత్తయి 26:57-75; యోహాను 18:28-38, లూకా 23:6-12లననుసరించి















కొన్ని గంటల తర్వాత కొంత మంది పేతురు దగ్గరకొచ్చి.



మూడవసారి పేతురు యేసెవరో తనకు తెలియదని బొంకాడు. వెంటనే కోడికూసింది. ఆందోళనతో పేతురు తలెత్తి చూడగానే అప్పుడే బయటకు తీసుకొని రాబడుతున్న యేసు అతని కళ్ళలోకి సూటిగా చూశాడు.



సిగ్గుతోనూ అవమానంతోనూ బయటకు పరుగెత్తిన పేతురు కుళ్ళి కుళ్ళి ఏడ్చాడు.




యూదుల న్యాయస్థానానికి మరణ శిక్ష విధించే అధికారం లేనందున దాని సభ్యులు యేసును శుక్రవారం ఉదయాన్నే రోమా గవర్నరైన పిలాతునొద్దకు తీసుకొని వెళ్ళారు. అయితే వారు ఎంతో తెలివిగా యూదుల మతపరమైన ఆజ్ఞలను ధిక్కరించాడనే నేరం మోపక రోమా ప్రభుత్వానికి వ్యతిరేకంగా రాజద్రోహం చేశాడన్న నేరాన్ని ఆయనమీద మోపారు. పిలాతు యేసును ఏకాంతంలో ప్రశ్నించిన తర్వాత యాజకులకు మరియు బయట నిలబడిన జనసమూహానికి ఆయనను తిరిగి అప్పగించాడు.






పిలాతు సందిగ్ధంలో చిక్కుకున్నాడు. యేసు రాజద్రోహం చేశాడనే విషయాన్ని అతడు నమ్మలేదు. "కాని ఒకవేళ నేనతన్ని వదిలిపెడ్తే యూదా మతాధికారులు గొడవ చేస్తారు. రోమాలో ఉన్న చక్రవర్తి దానికి నన్నే బాధ్యున్ని చేస్తాడు" అని తనలోతాను తర్కించుకొన్నాడు. చివరకు తన మనస్సాక్షిని సమాధాన పర్చుకొంటూనే తన్నుతాను కాపాడుకొనే మార్గం ఆలోచించాడు.



# మరణించాలనే తీర్పునొంది

యోహాను 18:37-19:16; మతతయి 27:3-10

రోమా ప్రభుత్వానికి వ్యతిరేకంగా రాజద్రోహం చేశాడనే నేరాన్ని యూదా నాయకులు యేసుపై ఆరోపించారు. రోమా గవర్నరైన పిలాతు యేసు నేరం చేశాడని నమ్మలేదు. కాని అది చెప్పి యూదా నాయకులకు కోపం తెప్పిస్తే వారు లేవనెత్తే అల్లర్లు, గొడవలు రోమాలో ఉన్న చక్రవర్తి చెవిన బడతాయని అతడు భయపడ్డాడు. పస్కా పండుగకు యెరూషలేము వచ్చిన జనసమూహాన్ని చూడగానే అతనికి తప్పించుకొనే మార్గం స్ఫురించింది. యేసు మరణించాలా వద్దా అనేది ప్రజలే నిర్ణయించుకొనేలా చేయాలనుకొన్నాడు. కాని యాజకులే ప్రజలను యేసుకు వ్యతిరేకంగా త్రిప్పుతున్నారనే విషయం అతనికి తెలియదు.




పిలాతు విస్తుపోయాడు. యేసును రక్షించడానికి అతడు మరొక ప్రయత్నం చేశాడు.
అతన్ని కొరడాలతో కొట్టండి.
అతనికి శిక్ష విధిస్తే బహుశా వీరికి తృప్తి కలుగవచ్చు.


కాబట్టి యేసును చర్మపు కొరడాలతో కొట్టారు. ఆ తర్వాత సైనికులు ఉత్సాహంగా ముళ్ళతో ఒక కిరీటమల్లి ఆయన తలమీద పెటాగు
యూదుల రాజా వందనం!


క్రూరంగా కొట్టబడిన యేసును చూడడం వల్ల ఆగుంపులో సానుభూతి కలుగుతుందని తలంచిన పిలాతు, ఆయనను జనసమూహం ముందుకు తీసుకొని వచ్చాడు.
ఇదిగో మీరు తెచ్చిన వ్యక్తి
సిలువ వేయండి!
సిలువ వేయండి!




అది పిలాతు ప్రతీకారం. తాము మరణానికి అప్పగించిన వ్యక్తి తలమీద ఆ మాటలను చూసిన యూదా మతాధికారులు కోపంతో మండిపడతారని అతనికి తెలుసు.




ఒక నిరపరాధిని అప్పగించి నేను పాపం చేశాను.
దానితో మాకేమి?


ఇదిగో మీ పాడు డబ్బు తీసుకోండి నాకవసరం లేదు.
భరించలేని అపరాధ భావంతో వెళ్ళి అతడు ఉరివేసుకొన్నాడు.


కాని అతడు తిరిగి ఇచ్చేసిన డబ్బు తాను వంచించిన వాన్ని కాపాడలేకపోయింది. యేసు ఇప్పుడు రోమా సైనికుల చేతిలో ఉన్నాడు. వారు ఒక బరువైన సిలువను ఆయన వీపుమీద మోపి కల్వరి అనే కొండమీదకి వెళ్ళే దారిగుండా బలవంతంగా ఈడ్చుకొని వెళ్ళారు.

# ఒక రాజు సిలువ వేయబడ్డాడు.

లూకా 23; 26-46; యోహాను 19:25-27

పస్కా పండుగను జరుపుకోవడానికి పాలస్తీనా అంతటి నుండి ఎంతో మంది ప్రజలు ఆనందోత్సాహాలతో యెరూషలేం చేరుకొంటున్నారు. కాని శుక్రవారం ఉదయమే అందిరినీ కలవరపరిచే వార్త వణికించే మంచు పవనం లాగ పట్టణమంతా వ్యాపించింది. రాజద్రోహ నేరం క్రింద నజరేయుడైన యేసును సిలువ వేయబోతున్నారు.

మరణశిక్షను అమలు చేసే ఆ కొండకు దారి తీసే వీధి అంతా రకరకాల మనుషుల చిత్రమైన కలయికతో కూడిన జనవాహినితో నిండిపోయింది. దానిలో యేసు మరణాన్ని కోరుతున్న యాజకులు పరిసయ్యులు ఉన్నారు. పాపాలను క్షమించిన వాని కొరకు అంగలారుస్తున్న స్త్రీలున్నారు. రోగులను స్వస్థపర్చిన వానిరొకు ఏడుస్తున్న వారున్నారు. అంతేగాక కేవలం కుతూహలంతో మరణశిక్ష నొందాలనే తీర్పు తీర్చబడ్డవాడు సిలువనెలా మోసుకొని వెళ్తున్నాడో చూడాలని వచ్చినవారూ ఉన్నారు.



దారిలో బరువైన ఆ సిలువను మోయలేక యేసు కుప్పకూలిపోయాడు. ఆ జుగుప్సాకరమైన ఊరేగింపు కొనసాగించడానికి రోమా అధికారి అక్కడే నిలబడి ఒక ప్రేక్షకునిలా చూస్తున్న కురేనీయుడైన సీమోను అనే వ్యక్తిని పట్టుకొని....




యేసు మరియు ఆయనతోపాటు సిలువవేయబడవల్సి ఉన్న ఇద్దరు దొంగలు కలువరి చేరేటప్పటికి ఉదయం 9 గంటలయ్యింది. అక్కడ దేవుని కుమారుడు సిలువకు మేకులతో కొట్టబడ్డాడు. ఆయన తలకు పైగా "యూదుల రాజైన నజరేయుడగు యేసు" అనే విలాసము పెట్టబడింది.




కానీ రోమా సైనికులకు మాత్రం ఆయన రోమా చట్టాన్ని అనుసరించి మరణశిక్షనొందుతున్న మరొక ఖైదీ మాత్రమే.
ఈయన అంగీ ఎక్కడ కుట్టులేకుండా నేయబడి ఉంది ఎలా పంచుకుందాం?
దానిని ముక్కలు చేస్తే లాభం లేదు. అది ఎవరికి చెందాలో చీట్లు వేసి నిర్ణయిద్దాం.
యేసు స్నేహితులు నిలబడి చూస్తుండగా, కుతూహలంతో చూస్తూ జనసమూహాలు దాటివెళ్తుండగా ఆయన మరణం కొరకు ఎత్తులు వేసిన వారు ఆయనను పరిహసించడం మొదలు పెట్టారు.
నీవు ఇశ్రాయేలు రాజువైతే సిలువమీది నుండి దిగిరా! అప్పుడు మేము నిన్ను నమ్ముతాము.
నీవు క్రీస్తువైతే నిన్ను నీవు రక్షించుకో మమ్మల్ని కూడ రక్షించు.


నీవు మరణించబోతూ కూడా అలా మాట్లాడడానికి భయం వేయడం లేదా? మనమైతే మనం చేసిన నేరాలను బట్టి శిక్షించబడుతున్నాం. కాని ఈయన ఏ నేరం చేయలేదు గదా!
ప్రభువా నీవు నీ రాజ్యంలోకి వెళ్ళినప్పుడు నన్ను జ్ఞాపకం చేసుకో.
నేడే నీవు నాతో కూడ పరలోకంలో తప్పకుండా ఉంటావు.
ఆ తర్వాత యేసు తలవంచి అక్కడే నిలబడి ఉన్న తన తల్లిని చూచాడు. అంత వేదనలోనూ తన తల్లి సంరక్షణ నిమిత్తం ఆలోచించాడు. ఎందుకంటే చాలామంది దృష్టిలో ఆమె ఒక నేరస్తుని తల్లి.
యోహానూ, దయచేసి నా తల్లి సంరక్షణ బాధ్యత తీసుకో.
యోహాను మరియను తన ఇంటికి తీసుకొనివెళ్ళాడు. తన స్వంత తల్లిని చూసుకొన్నట్టుగా చేసుకొన్నాడు.
అప్పటికి మధ్యాహ్నమయ్యింది. ఒక వింతైన నీడ దేశాన్ని కమ్ముకొన్నది. మూడు గంటల పాటు అంతా చీకటి! అప్పుడు యేసు దేవునికి మొఱ్ఱపెట్టాడు.
తండ్రి నీ చేతికి నా ఆత్మ నప్పగించుకొంటున్నాను.
ఆ విధంగా పలికి ఆయన ప్రాణం విడిచాడు. అప్పుడు భూమి కంపించింది. యెరూషలేములో....

# ముద్రవేయబడిన సమాధి

మార్కు 15:38, 39, లూకా 23:48, 49;
యోహాను 19:38-42 మత్తయి 27:62-66 ల నుండి.




దాని భావమేమిటంటే కలువరి అనే కొండ మీద దేవుని కుమారుడు ఈ లోకమంతటి పాపం కొరకు మూల్యం చెల్లించడానికై తన ప్రాణం పెట్టాడు. దేవాలయంలోని తెర మానవున్ని ఇంకేమాత్రం దేవుని సన్నిధి నుండి వేరు చేయలేదు. ఎందుకంటే కుమారుడైన యేసు తండ్రియైన దేవుని వద్దకు వెళ్ళడానికి మార్గం సిద్ధపర్చాడు.

పట్టణం బయట సిలువ వేసే కార్యక్రమమంతా నిర్వహించిన రోమా అధికారి కూడ జరిగింది చూచి ఆశ్చర్యపడ్డాడు. తన శత్రువులను క్షమించిన ఆ మహోన్నత వ్యక్తిని గౌరవ భావనతో చూస్తుండి పోయాడు.




ప్రజలు కూడా ఆయన మరణించిన విధానం చూసి కదిలి పోయారు. వారు పట్టణానికి తిరిగి వెళ్తుండగా




యెరూషలేములో యూదా న్యాయసంఘ సభ్యుడు మరియు యేసును రహస్యంగా అనుసరించిన వాడును అయిన అరిమతయి యోసేపు ధైర్యంగా పిలాతునొద్దకు వెళ్ళాడు.




యోసేపు ఎంతో భక్తితోనూ గౌరవంతోనూ యేసు శరీరాన్ని సిలువమీదనుండి దించి తన స్నేహితుడైన నికోదేముతో కలిసి నార బట్టలతో చుట్టి తన తోటలో తన కొరకు తొలిపించుకొన్న సమాధిలో ఉంచాడు.


మరునటిరోజు ఉదయమే పరిసయ్యులు, యాజకులు కూడ పిలాతునొద్దకు వెళ్ళారు.
తాను మూడురోజుల తర్వాత తిరిగి లేస్తానని యేసు చెప్పడం మాకు గుర్తుంది. ఆ సమాధికి ముద్రవేసి కావలి కాయడానికి మీ సైనికులకు ఆజ్ఞాపించండి. లేకపోతే అతని శిష్యులతని శరీరాన్ని ఎత్తుకొని పోయి అతడు చెప్పినట్లుగానే తిరిగి లేచాడని చెప్పుకొంటారు.
మీకు కావల్సినంత మంది సైనికులను తీసుకొని వెళ్ళి మూడవరోజు గడిచిపోయే దాకా కావలిఉండే ఏర్పాటు చేయండి.


కాబట్టి సమాధికి ముద్ర వేయబడింది.
రోమా సైనికులను కావలి ఉంచారు.
అయిపోయింది. తన్నుతాను దేవుని కుమారుడనని చెప్పుకొన్న ఈ మనిషిని గూర్చి ఇదే మనం చివరిసారి వినడం!

# ప్రభువు లేచాడు!

మార్కు 16:1-7; యోహాను 20:2-28; మత్తయి 28:11-15 లూకా 24:13-32



యేసు శరీరాన్ని ఎవరో ఎత్తుకొని పోయారని భావించిన మరియ ఆ విషయం పేతురు మరియు యోహానులకు చెప్పడానికి వెనుదిరిగి యెరూషలేములోకి పరుగెత్తింది. కాని మిగిలిన వారు సమాధిలోకి ప్రవేశించి, అక్కడ ఒక దేవదూత కూర్చుండి ఉండడం చూశారు.




నగరంలో ఉన్న పేతురు మరియు యోహానులు మరియ తెచ్చిన వార్త విని ఎంత కలవరపడ్డారంటే వెంటనే ఆమెకన్నా ముందు పరుగెత్తి సమాది వద్దకు వచ్చారు. అక్కడ.....




సమాధిలో ఉంచినప్పుడు ఆయనకు చుట్టిన వస్త్రాలు మాత్రమే ఉన్నాయి వాటినేం చేసుకుంటాం?



యేసు మృదువుగా "మరియా" అని పిలిచాడు. ఆమె వెంటనే అటు తిరిగి పునరుత్థానుడైన తన ప్రభువును చూచింది.




తోటలో జరిగిన దానిని బట్టి ఆశ్చర్యచకితులైనవారు కేవలం ఆయన శిష్యులే కాదు. యెరూషలేముకు వెళ్ళిన రోమా సైనికులు యాజకులు మరియు పరిసయ్యుల వద్దకు వెళ్ళి జరిగింది చెప్పారు. వారది విని వాస్తవమేమిటో ప్రజలకు తెలిస్తే ఏమవుతుందోనన్న భయంతో యుక్తిగా ఆలోచించి,




సైనికులా అబద్ధాన్ని ప్రచారం చేస్తుండగా యేసు ఎమ్మాయికి వెళ్తున్న ఇద్దరు శిష్యులను కలుసుకున్నాడు వారు ఆయనతో మాట్లాడారు కాని ఆయనెవరో వారికి తెలియలేదు.



ఆ రోజు రాత్రి వారు ఎమ్మాయిలో భోజనం చేస్తుండగా యేసు రొట్టెను తీసుకొని ఆశీర్వదించాడు. దానిని వారికందించినప్పుడు వారు హఠాత్తుగా ఆయనను గుర్తుపట్టారు.



# మూసిన తలుపుల వెనక

లూకా 24:33-43; యోహాను 20:19-21:6







అవును మాకు తెలుసు. మగ్దలేనే మరియ ఆయనను చూసింది. అలాగే పేతురు కూడ
అవును! ఆయనను ఎరుగనని చెప్పిన నాకు కూడ ఆయన కనిపించాడు.
హఠాత్తుగా ఆ గదిలో యేసు ప్రత్యక్షమయ్యాడు. కాని శిష్యులు ఆయన ఆత్మను చూస్తున్నామని అనుకున్నారు.
మీరెందుకు భయపడుతున్నారు? నేనే. నా చేతులు మరియు కాళ్ళు చూడండి.
ఓ ప్రభువా నిజంగా నీవేనా?
నాకు తినడానికేమైనా ఇవ్వండి. నేను నిజంగానే వచ్చానని మీరు గ్రహించగలుగునట్లు అది తింటాను.
వారికి వీలైనంత వేగంగా తోమాను వెదకాలని శిష్యులు ప్రయత్నించారు.
యేసు లేచాడు. మేమాయనను చూశాం.
ఆయన చేతులలో మేకుల గుర్తులు చూస్తేనే గాని నేనది నమ్మను!


ఒక వారం తర్వాత తిరిగి శిష్యులు తలుపులు వేసుకొని లోపల ఉన్నప్పుడు, తోమా కూడ వారితో ఉన్నాడు. యేసు తిరిగి వారి ముందు ప్రత్యక్షమయ్యాడు.
తోమా నా చేతులను, నా ప్రక్కను ముట్టుకొని చూడు.


నా ప్రభువా! నాదేవా!
తోమా నీవు చూసి నమ్మావు. చూడక నమ్మిన వారు ధన్యులు.
యేసు తమకిచ్చిన ఒక ఆజ్ఞకు లోబడి, ఆయన శిష్యులు గలిలయ ఉత్తర భాగానికి వెళ్ళారు.


ఒకనాటి సాయంకాలం వాళ్ళు చేపలు పట్టడానికి వెళ్ళారు. వారు రాత్రంతా వలలు వేస్తూనే ఉన్నారు గాని ఏమీ దొరకలేదు. తెల్లవారేముందు ఎవరో ఒడ్డున ఉన్నట్టుగా కనిపించింది.
మీ వలలు పడవకు కుడివైపున వేయండి.


వారు వెంటనే లోబడ్డారు. వల నిండా ఎన్ని చేపలు పడ్డాయంటే దానిని లాగడం వారికి కష్టమయ్యింది.

# చివరి ఆజ్ఞ

యోహాను 21:7-18; మత్తయి 28:16-20; లూకా 24:44-51









ఇంకా రెండుసార్లు యేసు అదే విధంగా అడిగాడు. ప్రతిసారి పేతురు తన ప్రేమను వ్యక్తం చేశాడు. అప్పుడు యేసు అతనికొక గొప్ప బాధ్యతను అప్పజెప్పాడు.




కొన్ని రోజుల తర్వాత తనను వెంబడించిన వారిలో ఐదు వందల మంది ఆయన ఆజ్ఞననుసరించి గలిలయ సముద్రానికి దగ్గరగా ఉన్న ఒక కొండ మీద సమావేశమై ఉన్నప్పుడు యేసు వారి ముందు ప్రత్యక్షమయ్యాడు. వారికొక గొప్ప ఆజ్ఞనిచ్చాడు.




అది జరిగిన తర్వాత పదకొండుమంది శిష్యులు యెరూషలేముకు తిరిగి వెళ్ళారు. అక్కడ యేసు వారిని కలుసుకున్నాడు. దేవుడు తనను ఈ లోకానికి రక్షకునిగా పంపించిన ఉద్దేశాన్ని తాను తన మరణం మరియు పునరుత్థానముల ద్వారా ఏ విధంగా నెరవేర్చాడో వివరించాడు. ఆ కార్యాన్ని కొనసాగించవల్సిందిగా ఆయన వారిని ఆదేశించాడు. అయితే దేవుని పరిశుద్ధాత్మ శక్తి మీ మీదికి వచ్చేంతవరకు యెరూషలేములోనే కనిపెట్టండి.
ఆయన పునరుత్థానుడైన తర్వాత నలభయ్యో రోజు ఆయన తన శిష్యులను బేతనియకు దగ్గరలో ఉన్న ఒలీవల కొండకు తీసుకొని వెళ్ళాడు. వారిని ఆశీర్వదిస్తూ పరలోకానికి ఆరోహణమయ్యాడు.

# దేవుని అద్భుతమైన కుటుంబంలో నీవెలా భాగమవుతావు

దేవుడు కుటుంబాలను ప్రేమిస్తాడు. దేవుడు ఈ లోకమంతటిని సృష్టించిన తర్వాత మొట్టమొదటి కుటుంబాన్ని సృష్టించాడు. ఒక పురుషుని మరియు ఒక స్త్రీని. -వారి పేర్లు ఆదాము మరియు హవ్వ వారి మెుదటి ఇల్లు ఏదెను తోట. అద్భుతమైన నివాసప్రదేశమది.




దేవుడు మంచి దేవుడు. ఆదాము హవ్వలకు కేవలం మంచే జరగాలని ఆయన కోరుకున్నాడు. వారేమి చేయాలో ఏమి చేయగూడదో స్పష్టంగా చెప్పాడు. వారు దేవునికి విధేయులు కావడం లేదా అవిధేయులు కావడం అనే రెండింటిలో దేనినైనా ఎన్నుకొన గల్గిన శక్తిని కలిగి ఉన్నారు.




సాతాను దేవున్ని ద్వేషిస్తాడు. ఆదాము హవ్వలు నివసించే తోటలోకి సాతాను పాము రూపంలో వచ్చాడు. దేవుడు వారికి నిజం చెప్పలేదని హవ్వతో అన్నాడు. అపండును గూర్చి సాతాను చెప్పిన దాన్ని హవ్వ నమ్మింది. దాన్ని తినవద్దని ఆదాముకు తెలుసు. కాని దేవుని మాటకు అవిధేయుడు కావడానికి అతడు నిర్ణయించుకొన్నాడు.


128

ఆదాము హవ్వలు దేవునికి అవిధేయులైనప్పుడు చాలా భయంకరమైన పరిణామాలు ఏర్పడ్డాయి. వారు భయపడి దేవునికి కనబడకుండా దాక్కున్నారు. వారు పాపం చేశారు గనుక ఏదెను తోట వదిలి వెళ్ళాలని దేవుడు వారికి చెప్పాడు. సంతోషకరమైన ప్రపంచం ఒక విచారకరమైన స్థలంగా మారింది. ప్రేమకు బదులు ద్వేషం నిండింది. మనుషులు ఒకరినొకరు చంపుకోవడం కూడ మొదలయ్యింది.







ఆదాము, హవ్వలకు ఇద్దరు కుమారులు కలిగారు. వారి పేర్లు కయీను మరియు హేబెలు. వారి పాపాలు క్షమించబడాలంటే, ఏ లోపం లేని పరిపూర్ణమైన జంతువును బలిగా అర్పించాలని దేవుడు వారికి చెప్పాడు. కయీను రచికరమైన పండ్లు పండించి అవి దేవునికి అర్పించాడు. కాని కయీను తన అదేశాలను అనుసరించనందుకు దేవుడు ఆ అర్పణను బట్టి సంతోషించలేదు. దేవుడు తన సోదరుడర్పించిన అర్పణను స్వీకరించి, తన అర్పణను అంగీకరించనందుకు కయీనుకెంతో అసూయ కలిగింది. అందువల్ల కోపంతో హేబేలును చంపాడు.

మానవులా విధంగా పాపం చేస్తూనే ఉన్నారు. చివరికి లోకం పాపంతో ఎంతగా నిండిపోయిందంటే, దేవుడు ఒక్క కుటుంబాన్ని తప్ప ప్రపంచమంతటినీ నాశనం చేయాలనుకున్నాడు. ఆ ఒక్క కుటుంబం, నోవహు అనే వ్యక్తిది. నోవహు దేవున్ని ప్రేమించాడు మరియు ఆయనకు లోబడడానికి ప్రయత్నించాడు. దేవుడు ఒక పెద్ద ఓడను కట్టమని చెప్పినప్పుడు నోవహు లోబడ్డాడు గనుక జల ప్రళయం వచ్చినప్పుడు రక్షించబడ్డాడు.



కొన్ని వందల సంవత్సరాల పాటు దేవున్ని ప్రేమించిన వారు తమ పాపములు క్షమించబడడానికి ఏ లోపం లేని జంతువును బలిగా అర్పిస్తూ దేవునికి లోబడ్డారు. కాని చాలా మంది దేవునికి లోబడకుండా తమ స్వంత చేతులతో లోహం తోనూ కర్రతోనూ చేసిన దేవతలను పూజించారు.



అబ్రహాము అనే ఒక వ్యక్తి మరియు అతని భార్య దేవున్ని నిజంగా ప్రేమించారు. వారికి పిల్లలు లేరు. అది ఆ రోజులలో ఒక ఘోరమైన సమస్యగా ఉండేది. వారు 90 సంవత్సరాలు పైబడిన వృద్ధులైనా వారికి ఒక కుమారున్ని ఇస్తాననీ ఇస్సాకు అనబడే ఆ కుమారుడు ఒక గొప్ప జనాంగంగా వర్ధిల్లుతాడనీ దేవుడు చెప్పాడు.

అబ్రహాము ఇస్సాకు నెంతగానో ప్రేమించాడు. కాని ఒక రోజు దేవుడతని విశ్వాసాన్ని పరీక్షించాలని అనుకున్నాడు. అతడు దేవునికి తన జీవితంలో ప్రథమస్థానం ఇస్తాడా లేదా అని చూడాలనుకున్నాడు. తన కుమారుడైన ఇస్సాకును ఒక బలిపీఠం మీద బలిగా అర్పించమని దేవుడు అబ్రహామును కోరాడు. అబ్రహాముకు దేవునిలో ఎంత విశ్వాసముందంటే వెంటనే లోబడ్డాడు. కాని దేవుడతన్ని ఆపి ఇస్సాకుకు బదులుగా ఒక జంతువును అర్పించమని చెప్పాడు. 2000 సంవత్సరాల తర్వాత దేవుని ఏకైక కుమారుడైన యేసు అదే స్థలంలో సిలువ వేయబడ్డాడు.








కొనానులో కరువు వచ్చినప్పుడు అబ్రహాము మునిమనుమలు ఐగుప్తుకు వెళ్ళారు. అక్కడ ఆహెబ్రీయులు 400 సంవత్సరాలు జీవించారు. ఐగుప్తీయులు వారికి వ్యతిరేకులై తమకు బానిసలుగా చేసుకొని వారిని అణగద్రొక్కినప్పుడు ప్రజలంతా సహాయం కొరకు దేవునికి మొఱ్ఱపెట్టారు. ఆయన వారి మొఱవిని వారిని బానిసత్వం నుండి విడిపించడానికి మోషేను పంపించాడు.

మోషే చిన్న శిశువుగా ఉన్నప్పుడు నీటిపై తేలే జమ్ము పెట్టెలో అతన్ని చూసిన ఐగుప్తు రాజకుమార్తె అతన్ని రక్షించింది. చాలా సంవత్సరాల తర్వాత దేవుడు ఒక మండుతున్న పొదలో నుండి మోషేను పిలిచి ఫరో దగ్గరికి పంపాడు. ఆ తర్వాత ఏం జరిగిందంటే, ఫరోకు దేవునికి మధ్య శక్తి, అధికారము మరియు ఇష్టాఇష్టాల మధ్య గొప్ప పోరాటం!







ఆ తర్వాత ఎన్నడూ, ఎప్పుడూ జరగని ఒక గొప్ప విషయం జరిగింది. అదే పస్కా, దేవుడు తన ప్రజలను ఐగుప్తు నుండి విడిపించిన ఆ దినాన్ని ఈ రోజు కూడ పండుగగా జరుపుకొంటారు. ఐగుప్తు దేశమంతటిలో ప్రతి ఐగుప్తీయుని ఇంటిలో జ్యేష్ఠకుమారుడు మరణిస్తాడని మోషే చెప్పాడు. అయితే తమ కుటుంబాలను ఏ విధంగా కాపాడుకోవాలో కూడ అతడు ఇశ్రాయేలీయులకు తెలియజేశాడు.
తొమ్మిది సార్లు మనలను వెళ్ళనిస్తానని చెప్పిన ఫరో తన మాట తప్పాడు. అతడిప్పుడేం చేస్తాడో?
ఈసారి తప్పక మనం విడుదల పొందుతాం.
మన గుమ్మాలమీద మీరెందుకు గొర్రెపిల్ల రక్తాన్ని పూస్తున్నారు?
మరణదూత మన ఇండ్లను దాటి వెళ్ళడానికి ఈ రక్తం గుర్తుగా ఉంటుందని దేవుడు మోషేతో చెప్పాడు.
ఆ రోజు సాయంత్రం ప్రతి హెబ్రీ కుటుంబం ఐగుప్తును వదిలి వెళ్ళడానికి సిద్ధపడింది. వారు "పస్కా విందు" అనే విందు చేసుకొన్నారు. ఎందుకంటే మరణదూత వారి ఇళ్లను దాటి వెళ్తూ ఉంది.



మరుసటిరోజు ఉదయం ఫరో హెబ్రీయులను వెళ్ళనిచ్చాడు. తర్వాత తన మనసు మార్చుకొని మోషే మరియు ఇశ్రేయేలీయుల వెనక తన సైన్యాన్ని పంపాడు. ఇశ్రేయేలీయులు ఎర్రసముద్రానికి మరియు ఐగుప్తు సైన్యానికి మధ్య చిక్కుకొని పోయారు. తర్వాత దేవునికి వేల వేల సంవత్సరాల పాటు మహిమను కలిగించే విధంగా జరిగిన సంఘటనలో సముద్రం పాయలుగా చీలితే ఆరిననేల మీద ఇశ్రాయేలీయులు నడిచి వెళ్లారు.

ఈ సంఘటననే "నిర్గమం" అని అంటారు. పస్కా పండుగ మరియు 'నిర్గమం' అనే ఈ సంఘటనలు దేవుడు తన కుటుంబాన్ని ఏ విధంగా రక్షిస్తాడో. తెలిపే ఉదాహరణలు. అంతేగాకుండా పాపపు బానిసత్వం నుండి ప్రతి వ్యక్తిని రక్షించి తన కుటుంబంలో చేర్చుకోవడానికి దేవుడు ఏ విధంగా మార్గం సిద్ధపరుస్తాడో తెలిపే గుర్తులుగా ఈ సంఘటనలున్నాయి.

పదిహేను వందల సంవత్సరాల తర్వాత ప్రతి సంవత్సరం యేసు పస్కా పండుగను ఆచరించాడు. ఆయన మరణించడానికి ముందు తన శిష్యులతో కలిసి చేసిన చివరి భోజనం ఈ పస్కా విందులోనే. "ప్రభువు రాత్రి భోజనం" అని ప్రసిద్ధమైనది అదేవిందు.



'నిర్గమం' తర్వాత అంటే ఇశ్రాయేలీయులు బానిసత్వం నుండి విమోచించబడిన తర్వాత దేవుడు మోషేను సీనాయిపర్వతం మీదికి పిలిచి, అతనికి "పది ఆజ్ఞలు" ఇచ్చాడు. ప్రజలు ఏవిధంగా జీవించాలో తెలిపే దేవుని ఆదేశాలవి. దేవుని ప్రమాణాలకు సరితూగే విధంగా తాము జీవించలేమని మానవులకు తెలిపే కొలబద్దలవి. ప్రతిఒక్కరూ వాటిలో కనీసం ఒక్క ఆజ్ఞ విషయంలో నైనా అవిధేయులయ్యారు. ఈ ఆజ్ఞలకు అవిధేయత చూపడమే లేదా ఈ ఆజ్ఞలను అతిక్రమించడమే పాపమని దేవుడు చెప్పాడు.








దేవుడు తన ప్రజలకొరకు ఎడతెగకుండా ఎన్ని కార్యాలు చేస్తున్నా వారు ఎదురు తిరుగుతూ, ఫిర్యాదులు చేస్తూనే ఉన్నారు. ఒకనాడు వారిని శిక్షించడం కొరకు ఆయన వారి మధ్యకు విషసర్పాలను పంపాడు. చాలా మంది వాటి కాటు వల్ల మరణించారు.

అప్పుడు ప్రజలు తమ పాపాలను క్షమించమని దేవున్ని వేడుకొన్నారు. దేవుడు మోషేకు ఈ విధంగా చెప్పాడు. ఈ పాముల రూపంలో ఒక ఇత్తడిపామును చేసి ఒక కొయ్యను నిలువబెట్టి దానిమీద ఆ పామును ఉంచాలి. పాము కాటుకు గురియైన వారు దానిని చూస్తే చాలు జీవిస్తారు. విశ్వాసమనేది మానవులను తమ పాపం నుండి ఏ విధంగా రక్షిస్తుందో చెప్పడానికి ఉదాహరణగా ఈ సంఘటన చెప్పబడింది.




చాలాసార్లు ఇశ్రాయేలీయులు తమచుట్టూ ఉన్న దేవాలయాలలోని దేవతలను పూజించేవారు. లేదా నిజమైన దేవున్ని వెంబడించడానికి అనుసరించవల్సిన ఆజ్ఞలను నిర్లక్ష్యం చేసేవారు. ఆ తర్వాత పశ్చాత్తాపపడి దేవున్ని క్షమాపణ కోరేవారు. కళంకం లేని ఒక పరిపూర్ణమైన జంతువును బలి అర్పించడం ద్వారా తమ పాపాలకు క్షమాపణ నొందేవారు. దేవునితో తమ సంబంధాన్ని సరిచేసుకొనేవారు.

చాలా సంవత్సరాల తర్వాత దేవుని కొరకు ఒక అద్భుతమైన దేవాలయాన్ని నిర్మించవల్సిందిగా రాజైన దావీదు కుమారుడైన సొలొమోనును దేవుడు ఆదేశించాడు. ఆ దేవాలయంలో ప్రజల పాపాలు క్షమించబడే నిమిత్తం ప్రతిరోజు బలి అర్పించబడేది. ఆ దేవాలయం ఎన్నోసార్లు కూలద్రోయబడి, తిరిగి నిర్మించబడినప్పటికీ ఆ దేవాలయానికే యేసు వెళ్ళి తన తండ్రిని ఆరాధించాడు.

ఆ దేవాలయాన్ని కట్టడానికి ఏడు సంవత్సరాలు పట్టింది. దానిలో ఉపయోగించే ప్రతి భాగం, ప్రతి వస్తువు ముందుగానే చెక్కబడి మెరుగుపెట్టబడింది. అందువల్ల సుత్తె దెబ్బల శబ్దంకాని లేదా మరే పనిముట్టు శబ్దం కాని దేవాలయ ప్రాంగణంలో వినిపించకుండా దేవాలయ నిర్మాణం జరిగింది.



రాజైన దావీదు నుండి యేసు వరకు గడిచిన 1000 సంవత్సరాలలో ఇశ్రాయేలీయులు ఎన్నోమార్లు దేవునికి అవిధేయులయ్యారు. తమ పాపాలను వదిలి దేవునివైపు తిరగమని దేవుని ప్రవక్తలు ప్రజలకు సంవత్సరాల పాటు చెప్తూనే వచ్చారు. దేవుడు మెస్సయ్యాగా వస్తాడని కూడ వారు ప్రవచించారు.




ఇశ్రాయేలీయులు మనవంటి వారు, ఎందుకంటే మనందరం కూడ పాపం చేశాము. ఈ చెడు పనులు, చెడు ఆలోచనలను 'పాపం' అంటారు. ప్రతి ఒక్కరు దేవునికి ఎదురు తిరిగి పాపంలో జీవించిన వారేనని బైబిల్ చెప్తుంది. మనం దేవుని కుటుంబంలో సభ్యులం కాకుండా మన పాపాలు మనలను నిరోధిస్తాయి.

కాని మనం తన కుటుంబంలో సభ్యులం కావాలని దేవుడు కోరుతున్నాడు. అయితే మనంతట మనం దేవుని కుటుంబంలో స్థానాన్ని ఎన్నడూ సంపాదించుకోలేం. మనం ఏం చేసినా, ఎంత కష్టపడినా సరే!

అయినా దేవుడు మనలను ఎంతగానో ప్రేమించి మనం తనకు సమీపంగా ఉండాలని కోరుకొంటున్నాడు గనుక, మన కొరకు ఒక ప్రత్యేకమైన ప్రణాళికను రూపొందించాడు. దేవుడు మానవ జాతిలో భాగం కావాలనుకున్నాడు. ఆయన కుమారుడైన యేసు మానవునిగా జన్మించాడు. కాని ఆయన మానవ తండ్రి మూలంగా పుట్టలేదు.





ఒకనాడు గాబ్రియేలు అనే దేవదూత నజరేతులోని యోసేపు అనే ఒక వడ్రంగికి ప్రధానం చేయబడిన మరియ అనే కన్యక వద్దకు వచ్చాడు. ఆమెకు పుట్టబోయే కుమారుడు మానవ తండ్రి లేకుండా పరిశుద్ధంగా ఏ పాపం లేకుండా పుడతాడని చెప్పాడు. యేసు మానవ జీవితం ప్రారంభించేటప్పుడు జరిగిన అనేక సంఘటనలు దూత మరియతో చెప్పిన విషయాలను ఋజువు చేశాయి.













యేసు 33 ఏళ్ళపాటు పాపరహిత జీవితం జీవించాడు. చివరి మూడు సంవత్సరాలు ఆ దేశంలోని వారందరికి తన తండ్రియైన దేవుడ్ని గూర్చి చెబుతూ, వారే విధంగా జీవించాలో తెలియజేస్తూ, గొప్పగొప్ప అద్భుతాలను చేయడం ద్వార, పాపాలను క్షమించడం ద్వారా దేవుని శక్తిని ప్రదర్శిస్తూ జీవించాడు.









యేసు బంధించబడడానికి ముందు రాత్రి తన శిష్యులతో కలిసి పస్కా విందునాచరించాడు. ఒక మేడగదిలో జరిగిన ఆ విందు మోషేతో ప్రారంభించబడి 1400 ఏళ్ళు కొనసాగిన ఒక సంప్రదాయానికి కొనసాగింపు. అయితే ఈ లోక పాపమంతటినీ పరిహరించడానికి తన ప్రాణాన్ని అర్పించబోతున్నాని ఆయన మరొకసారి వివరించి ఇంకొక నూతన సంప్రదాయాన్ని ప్రారంభించాడు. యేసు రొట్టెను మరియు ద్రాక్షారసాన్ని తన త్యాగానికి గుర్తుగా సూచించాడు. లోకంలోని మానవులందరి పాపాల నిమిత్తం రావల్సిన శిక్షను తాను భరించే నిమిత్తం తాను సిలువ మీద మరణించాలన్న దేవుని ప్రణాళికను వివరించాడు.






యేసు తన మరణం గూర్చి మాత్రమే గాక, తాను మరణించి తిరిగి లేస్తానని కూడ ముందుగానే చెప్పాడు. "నేను పునరుత్థానుడనైన తర్వాత గలిలయకు వెళ్తాను. అక్కడ మిమ్మల్ని కలుసుకొంటాను". అని తన శిష్యులకు అభయమిచ్చాడు. "నన్నుగూర్చి ప్రవక్తలు ప్రవచించిందంతా నెరవేరుతుంది" అని అన్నాడు.

అది జరిగిన కొంతసేపటికే యేసు బంధించబడ్డాడు. తుఫానును నిమ్మళపర్చిన యేసు, మరణించిన లాజరును తిరిగి లేపిన యేసు, 5000 మందికి ఆహారం పంచిన యేసు సైనికులు తనను బంధించకుండా ఆపగలిగే వాడే. తనను కొట్టకుండా, సిలువకు మేకులతో బిగించకుండా నిరోధించగలిగేవాడే. కాని యేసు మన శిక్షను భరించడానికి తన్నుతాను మరణానికి అప్పగించుకొన్నాడు.

తీర్పు సమయంలో యేసు ఏనేరం చేయలేదని పిలాతు ప్రకటించాడు. కాని జనసమూహాన్ని సంతోషపర్చడానికి యేసుకు సిలువ మరణం శిక్షగా విధించారు.




యేసు మరణించిన తర్వాత ఆయన దగ్గరలోని ఒక సమాధిలో ఉంచబడ్డాడు. దానికి అడ్డంగా ఒక పెద్దరాయి ఉంచబడింది. దానికి రాజముద్ర వేశారు. మరియు రోమా సైనికులు కావలి ఉన్నారు. ఎందుకంటే ఆయనకు మరణశిక్ష విధించిన మతనాయకులకు ఆయన జీవించి ఉన్నప్పుడు తాను మరణించి తిరిగి లేస్తానని చెప్పిన మాటలు గుర్తున్నాయి. కాని మూడవ దినమైన ఆదివారం ఉదయాన కొంతమంది స్త్రీలు సమాధివద్దకు వెళ్ళారు. హఠాత్తుగా పెద్ద భూకంపం వచ్చింది. ఒక దూత సమాధికి అడ్డంగా ఉన్న రాయిని ప్రక్కకు దొర్లించాడు. దేవదూత ఆ స్త్రీలతో "భయపడకండి!..... ఆయనిక్కడ లేడు. ఆయన ముందే మీతో చెప్పినట్టుగా తిరిగిలేచాడు. ఆయన శరీరముంచిన ప్రదేశాన్ని వచ్చి చూడండి. త్వరగా వెళ్ళి ఆయన పునరుత్థానుడయ్యాడనీ వారిని కలుసుకోవడానికి ముందుగా గలలియకు వెళ్తున్నాడనీ ఆయన శిష్యులకు చెప్పండి.



యేసు పాప క్షమాపణ నిమిత్తం చెల్లించిన మూల్యాన్ని నీకు అన్వయించుకోవాలంటే, ఆయన యందు విశ్వాసముంచాలని నీవు నిర్ణయించుకోవాలి. యేసు మన పాపముల నిమిత్తం మరణించాడని మనం బహిరంగంగా ఒప్పుకొని దేవుడాయనను మృతులలో నుండి లేపాడని నమ్మినట్లయితే మన పాపాలను క్షమించి, మరచిపోతానని దేవుడు వాగ్దానం చేస్తున్నాడు. మనమా విధంగా చేసినప్పుడు మనం దేవుని కుటుంబంలో సభ్యులమవుతాం పరిశుద్ధాత్ముడు మనలో నివసిస్తాడు మరియు మంచి క్రైస్తవ జీవితం జీవించగల సామర్థ్యాన్ని ఇస్తాడు. ఈ జీవితం తర్వాత, ఎప్పటికీ దేవునితో ఉండడానికై మనం పరలోకానికి వెళ్తాం. బహుశా ఇంతకు ముందెన్నడూ నీవు నీ పాపాలను ఒప్పుకొని దేవున్ని క్షమాపణ అడగాలనే నిర్ణయం తీసుకొని ఉండకపోవచ్చు. దేవున్ని ఘనపర్చే జీవితం జీవించాలని తలంచకపోయి ఉండొచ్చు. ఇప్పుడే ఈ ప్రార్థన నీవెందుకు చేయకూడదు? యేసూ నీవు దేవుని కుమారుడవని నేను నమ్ముతున్నాను. నీవు మా అందరి పాపాలకు అంటే నా పాపాలకు మూల్యం చెల్లించడానికి ఈ లోకానికి వచ్చావని నమ్ముతున్నాను. నీవు మరణించి తిరిగి లేచావని ఇప్పుడు జీవిస్తున్నావనీ నమ్ముతున్నాను.

యేసుప్రభువా నా పాపాలు క్షమించు నీ అద్భుతమైన కుటుంబంలో నన్ను కూడ చేర్చుకో.

నాలోనికి వచ్చి నివసించమని, నాకు ప్రభువుగా ఉండమని కోరుతున్నాను - అమేన్

నేను విశ్వసిస్తున్నాను. యేసును నా రక్షకునిగా ఉండమని వేడుకొంటున్నాను.

(పేరు) (తేదీ)

నీవిప్పుడు చేస్తున్న నిర్ణయాన్ని అర్థం చేసుకోవడానికి నీకు సహాయపడే వాక్యాలు కొన్ని క్రింద ఇవ్వబడ్డాయి.

- యోహాను 3 : 16
- I యోహాను 5:11, 12
- యోహాను 1:12
- రోమీయులకు 3:23
- రోమీయులకు 5:8
- రోమీయులకు 6:23
- రోమీయులకు 10:9,10
- 2 కొరింధీయులకు 5:17

క్రీస్తు ఇచ్చే రక్షణ అనే బహుమానాన్ని నీవు స్వీకరించిన తర్వాత బైబిల్ చదివి ప్రార్థించడం ద్వారా దేవునితో మాట్లాడు. తొందరలోనే నీవాయనకు సన్నిహితమవుతావు. దేవుని అద్భుతమైన కుటుంబంలోని సభ్యుల కొరకు ఆయన నిర్దేశించిన పరిపూర్ణ జీవితాన్ని జీవించగలుగుతావు.



## ప్రియ చదువరి ఈ పుస్తకమును చదివిన తరువాత ఈ క్రింది ప్రశ్నలకు జవాబులు వ్రాయుటకు ప్రయత్నించుము

1. ఇమ్మానుయేలు అను పదమునకు అర్థమేమి?
2. యేసు పుట్టినపుడు దేవదూత గొల్లలతో ఏమి చెప్పెను?
3. ఎందుకు ప్రజలు యోహాను చే బాప్తిస్మము పొందిరి?
4. యేసు బాప్తిస్మము పొందినపుడు ఆకాశము నుండి ఏమి మాటలు వినబడెను?
5. అరణ్యములో యేసు సాతానును ఏలాగు ఎదిరించెను?
6. పేతురు యేసును ఏమని ఒప్పుకొనెను?
7. యేసు దేవాలయములోనికి ప్రవేశించి ఏమి చేసెను?
8. పక్షవాయువు గలవానితో యేసు ఏమి చెప్పెను?
9. యేసు గెత్సేమనె తోటలోనికి ఎందుకు వెళ్లాడు? ఏమని ప్రార్థించాడు?
10. యేసు సిలువ మీద ఎందుకు శిక్షించ బడ్డాడు?
11. యేసుకు తన మరణము గురించి తెలుసా? దానిని గూర్చి ఎప్పుడైనా చెప్పాడా?
12. కోడి కూసినపుడు పేతురు ఏమి జ్ఞాపకము చేసికొన్నాడు?
13. స్త్రీలు సమాధిలోకి ప్రవేశించి ఏమి చూశారు? అక్కడ కనిపించిన యౌవనుడు వారికేమి చెప్పాడు?
14. యేసు ఏలాటి రోగులను స్వస్థపరిచాడు?
15. యేసు ఎవరిని చనిపోయిన తరువాత బ్రతికించాడు?
16. ఇద్దరు దొంగలు సిలువ వేయబడ్డారు. వారిలో పశ్చాత్తాపము పొందిన దొంగ యేసుతో ఏమి చెప్పాడు?
17. యేసు వానితో ఏమి చెప్పాడు?
18. ఒకడు క్రొత్తగా ఎట్లు జన్మించగలడు?
19. యేసును విశ్వసించిన వానికి ఏమి సంభవించును?
20. యేసు క్రీస్తు విషయమై నీ వ్యక్తిగత ఉద్దేశ మేమి?

The Life of Christ
*Illustrated* - Telugu

*Cook Communications*
*Ministries International*

G G Enterprises
gg.amar@RMB.sril.in